సమస్త
# ప్రక్షాళనం
ధర్మం నిలబడాలి.. సత్యం గెలివాలి..
SAMASTA PRAKSHALANAM TELUGU DAILY
Editor: J Bhaskar



ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక :103 శనివారం 28-02-2026 పేజీలు : 12 వెల : 2/-

# ఢిల్లీ లిక్కర్ కేసులో సంచలన తీర్పు..



- కేజ్రీవాల్, మనీశ్‌లకు భారీ ఊరట.. కేజ్రీ కన్నీటి పర్యంతం
- కేజ్రీవాల్, సిసోడియాలకు క్లీన్ చిట్ ఇచ్చిన కోర్టు
- మాపై బురద జల్లారంటూ కేజ్రీవాల్ భావోద్వేగం
- "సత్యమే గెలుస్తుంది" అని మరోసారి రుజువైందని వ్యాఖ్య

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు ఈ రోజు కీలక తీర్పు వెలువరించింది. దాదాపు రెండేళ్ల పాటు సాగిన సుదీర్ఘ న్యాయ పోరాటం తర్వాత.. ఈ కేసులో జైలుపాలైన ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తో పాటు విద్యాశాఖ మాజీ మంత్రి మనీశ్ సిసోడియాలను నిర్దోషులుగా తేల్చింది. ఈ మేరకు వారిపై మోపిన ఆరోపణలను కొట్టివేస్తూ తాజాగా తీర్పు చెప్పింది. తీర్పు వెలువడిన వెంటనే కేజ్రీవాల్ భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకున్నారు. తనను అక్రమంగా ఇంటి నుంచి తీసుకెళ్లి జైల్లో పెట్టిన రోజులను గుర్తు చేసుకుంటూ, చివరకు సత్యమే గెలిచిందని ఆయన పేర్కొన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా తమపై బురద జల్లారని ఆరోపించారు.



## కల్‌కతాలో భూకంపం.. బయటకు పరుగు తీసిన ప్రజలు

- రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో భూకంపం
- ఇళ్లు, కార్యాలయాలు, పాఠశాలల నుంచి బయటకు పరుగు
- ఇంట్లోని ఫ్యాన్, సోఫా కదలడం చూశామన్న నగరవాసి

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఈరోజు మధ్యాహ్నం రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీంతో భయాందోళనకు గురైన ప్రజలు ఇళ్లు, కార్యాలయాలు, పాఠశాలలు, అపార్ట్ మెంట్ల నుంచి బయటకు పరుగు తీశారు. నగరంలో భూకంపం సంభవించిందని, ఈ ప్రభావంతో పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని అధికారులు తెలిపారు. కోల్‌కతాలో కొన్ని సెకన్ల పాటు భూప్రకంపనలు వచ్చాయి. భూకంప కేంద్రాన్ని సమీపంలోని బంగ్లాదేశ్‌లో గుర్తించారు. కార్యాలయాలు, అపార్ట్ మెంట్లు, రహదారుల్లోని సీసీ కెమెరాల్లో భూకంపానికి సంబంధించిన వీడియోలు రికార్డయ్యాయి. ఇంట్లో సోఫాలో కూర్చున్నామని, ఆ సమయంలో హఠాత్తుగా ప్రకంపనలు వచ్చాయని, భయంతో ఇంట్లో నుంచి బయటకు పరుగు తీశామని స్వగత అనే స్థానికురాలు తెలిపారు.



## మావోయిస్టు నేతల లొంగుబాటుపై అసెంబ్లీలో ప్రకటన చేస్తా

- చట్టపరిధిలో వారు ఏమైనా చేసుకోవచ్చన్న ముఖ్యమంత్రి
- చట్టాలను ఉల్లంఘిస్తే మాత్రం ప్రభుత్వం తన పని తాను చేస్తుందని వ్యాఖ్య
- ప్రస్తుత పరిస్థితుల్లో తుపాకీ పట్టుకుంటే నడవదని మాజీ మావోయిస్టు కీలక వ్యాఖ్య

మావోయిస్టు కీలక నేతల లొంగుబాటుపై అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. మావోయిస్టు మాజీ అగ్ర నాయకులు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డి, సుజాతక్క, దామోదర్, చంద్రన్నలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సచివాలయంలో సమావేశమైన విషయం తెలిసిందే.

భేటీ అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలోకి వచ్చిన తర్వాత చట్టపరిధిలో వారు ఏమైనా చేసుకోవచ్చని తెలిపారు. చట్టాలను ఉల్లంఘిస్తే మాత్రం ప్రభుత్వం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు.

**తుపాకీ పట్టుకుంటే నడవదు: దేవ్‌జీ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అనంతరం మాజీ మావోయిస్టు దేవ్‌జీ కీలక వ్యాఖ్యలు చేశారు. రివార్డు పాలసీని కోటి రూపాయలకు పెంచాలని ఆయన కోరారు. తమకు ఐదెకరాల భూమి ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు

మిగతా 2లో



## దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు రావాలి

దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఆవిష్కరణలతో ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆయా పరిశ్రమలకు ఆర్థిక సంస్థలు ఆచరణాత్మక పరిష్కారాలతో అండగా నిలిచి మార్కెట్ నమ్మకాన్ని పెంచాలని సూచించారు. 'వికసిత్ భారత్' కోసం సాంకేతికత, సంస్కరణలు, ఆర్థికం అనే అంశంపై నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు. ప్రభుత్వం, పరిశ్రమలు, విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే సంస్కరణలు ఫలితాలుగా మారుతాయని మోదీ పేర్కొన్నారు. కాగితంపై ఉన్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో విజయాలుగా సాకారం అవుతాయని వివరించారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిందని ప్రధాని తెలిపారు. 11 ఏళ్ల క్రితం కేవలం రూ. 2 లక్షల

మిగతా 2లో

## 'న్యాయ వ్యవస్థపై నేను పెట్టుకున్న నమ్మకం నిలబడింది'

**ఢిల్లీ మద్యం కేసులో కోర్టు తీర్పుపై కవిత**

- ఢిల్లీ మద్యం పాలసీ కేసును కొట్టివేసిన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు
- ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్, కవిత, మనీశ్ సిసోదియాకు విముక్తి

2లో






2లో

## లిక్కర్ స్కాం కేసులో కవితకు క్లీన్ చిట్... కేటీఆర్ స్పందన

- లిక్కర్ స్కాం పేరుతో బీఆర్ఎస్‌ను రాజకీయంగా దెబ్బతీశారంటూ ట్వీట్
- ఈరోజు కోర్టులో కవితకు న్యాయం జరిగిందన్న కేటీఆర్
- తమ నేతలపై పెట్టిన కేసులన్నీ అబద్ధమని తేలుతుందని ధీమా
- కాంగ్రెస్, బీజేపీలు మీడియా ట్రయల్స్‌తో దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శలు



2లో

## రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

- ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోవడం లేదన్న బండి సంజయ్
- రైతు భరోసా నిధులపై మీ మాట మీరే విస్మరిస్తారా అని ప్రశ్న
- రైతు భరోసా నిధులు విడుదల చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరిక

## హైడ్రా పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారు: ఈటల రాజేందర్ ఆగ్రహం



## రాజ్యసభ రేసు: తెలంగాణలో రెండో సీటుపై కాంగ్రెస్ ఉత్కంఠ



2



2లో

## తమిళనాడులో ప్రజాస్వామ్యానికి గొప్ప చరిత్ర

**- ఒకే దశలో అసెంబ్లీ ఎన్నికలు!: సీఈసీ జ్ఞానేశ్ కుమార్**

- ప్రాచీన కాలం నుంచే తమిళనాడులో కుడవోలై విధానం
- అది ప్రపంచానికి ఆదర్శం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు

# ఢిల్లీ లిక్కర్ కేసులో సంచలన తీర్పు..

**ఆధారాలులేని ఆరోపణలు..**

ఈ కేసులో అరవింద్ కేజ్రీవాల్ మరియు మనీశ్ సిసోడియా మధ్య ఎలాంటి కుట్ర జరగలేదని, సీబీఐ సమర్పించిన సాక్ష్యాల్లో పస లేదని కోర్టు తేల్చిచెప్పింది. "కేవలం అనుమానాలతో తీవ్రమైన ఆరోపణలు చేయలేరు.. ఆధారాలు లేకుండా ఒక వ్యక్తిని దోషిగా నిలబెట్టడం సరైంది కాదు" అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసులో కేజ్రీవాల్‌ను నిర్దోషిగా ప్రకటించడంతో, ఆయనపై ఉన్న అన్ని చట్టపరమైన అడ్డంకులు తొలగిపోయాయి.

**తగ్గేదే లేదన్న కేజ్రీవాల్..**

కోర్టు వెలుపల కేజ్రీవాల్ మాట్లాడుతూ.. తనను జైలు గోడలు భయపెట్టలేకపోయాయని, కానీ న్యాయం జరిగినప్పుడు కలిగే ఆనందం కన్నీళ్ల రూపంలో వచ్చిందని చెప్పారు.

"నన్ను జైలుకు పంపడం ద్వారా ఆప్‌ను అంతం చేయాలని చూశారు. కానీ ఈ రోజు న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో వారి కుట్రలు పటాపంచలు అయ్యాయి" అని ఆయన ఘాటుగా స్పందించారు. ఈ తీర్పుతో ఢిల్లీ రాజకీయాల్లో కేజ్రీవాల్ మళ్లీ బలమైన శక్తిగా ఎదిగే అవకాశం కనిపిస్తోంది.

**దమ్ముంటే ఇప్పుడు ఎన్నికలు నిర్వహించండి...**
**మోదీకి సవాల్ విసిరిన కేజ్రీవాల్**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో క్లీన్‌చిట్ లభించిన అనంతరం ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)ని నాశనం చేసేందుకే కుట్ర పన్నారని ఆరోపించారు. దమ్ముంటే ఢిల్లీలో వెంటనే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించి, ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని కేంద్రానికి సవాల్ విసిరారు.

మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ వంటి సీనియర్ నేతలతో కలిసి పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తప్పుడు కేసులో తనను, ఆప్ నేతలను ఇరికించినందుకు మోదీ, షా ద్వయం ఢిల్లీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదొక తప్పుడు, కల్పిత, పూర్తిగా నిరాధారమైన కేసని, అందుకే న్యాయవిచారణలో నిలవలేకపోయిందని అన్నారు.

ఈ కేసులో విచారణ ప్రారంభించడానికి తగిన ఆధారాలు లేవని రౌస్ అవెన్యూ కోర్టు 600 పేజీల తీర్పులో స్పష్టం చేసిందని కేజ్రీవాల్ గుర్తుచేశారు. సీబీఐ కేసును కోర్టు కొట్టేసిన నేపథ్యంలో, ఈడీ కేసు కూడా నిలబడదని, త్వరలోనే దానిని ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేస్తామని తెలిపారు. ఈ తీర్పుతో తాను, మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ వంటి ఆప్ నేతలు 'కట్టర్ ఇమాన్‌దార్' (అత్యంత నిజాయతీపరులు) అని మరోసారి రుజువైందని అన్నారు.

"ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలే ఈ కుట్రకు సూత్రధారులు. మమ్మల్ని అధికారం నుంచి దించేందుకే నాలుగేళ్లుగా సీబీఐ, ఈడీ వంటి ఏజెన్సీలను వాడుకుని వేధించారు" అని కేజ్రీవాల్ ఆరోపించారు. ఇప్పుడు ఎన్నికలు పెడితే, బీజేపీకి 10 సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ, రాబర్ట్ వాద్రాలపై కేసులు ఉన్నా ఎందుకు జైలుకు వెళ్లడం లేదని, కాంగ్రెస్ ఆరోపణలపై అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు.

# దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు ముందుకు రావాలి

కోట్లుగా ఉన్న మూలధన పెట్టుబడులు, 2026-27 బడ్జెట్‌లో రూ. 12 లక్షల కోట్లకుపైగా పెరిగాయని వివరించారు. ఈ భారీ కేటాయింపులు ప్రైవేట్ రంగానికి ఒక సంకేతమని పేర్కొన్నారు. మరోవైపు, బడ్జెట్‌లోని విషయాలపై మరింత చర్చ జరిపేకంటే దాని తక్షణ అమలుపై దృష్టి పెట్టాలని ప్రధాని మోదీ వాటాదారులను కోరారు. "బడ్జెట్ గురించి చర్చించడం దీని ఉద్దేశం కాదు. వీలైనంత త్వరగా బడ్జెట్‌ను అమలు చేయడం, అది సులభమైన మార్గంలో చేయడం దీని ఉద్దేశం. వాటాదారులందరూ దీని నుంచి ప్రయోజనం పొందాలి. బడ్జెట్‌ను కేవలం స్వల్పకాలిక వ్యాపార పత్రంగా చూడకూడదు. అది ఒక విధానపరమైన మార్గదర్శి. బడ్జెట్ ప్రభావాన్ని పటిష్టమైన, వాస్తవిక పారామితులపై అంచనా వేయాలి. ఇలాంటి విధానాలు మౌలిక సదుపాయాలను విస్తరించాలి. రుణ లభ్యతను మరింత సరళతరం చేయాలి. సులభతర వాణిజ్యాన్ని పెంచాలి. పాలనలో పారదర్శకత పెరగాలి. ప్రజల జీవనం మరింత సులభతరం కావాలి. బడ్జెట్‌లో ఇందుకు సంబంధించిన నిర్ణయాలు మాత్రమే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. అత్యంత గొప్ప విషయం ఏమిటంటే ఏ బడ్జెట్‌ను కూడా వేరు చేసి చూడడానికి వీల్లేదు. దేశ నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ. ప్రతీ బడ్జెట్ ఒక పెద్ద లక్ష్యాన్ని చేరుకునేందుకు ఒక అడుగు అవుతుంది. మన ముందు ఉన్న ఆ పెద్ద లక్ష్యం ఏమిటంటే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతావని. ప్రతీ సంస్కరణ, ప్రతీ మార్పు ఈ సుదీర్ఘ ప్రస్థానాన్ని దృష్టిలో పెట్టుకొని మాత్రమే చేయాలి."

అదేవిధంగా, ఆర్థిక రంగం గురించి కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్చించారు. దీర్ఘకాలిక ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి బాండ్ మార్కెట్లను మెరుగుపరిచేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. విదేశీ పెట్టుబడి చట్టాన్ని మరింత అనుకూలంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

"విదేశీ పెట్టుబడి చట్టాన్ని సులభతరం చేస్తున్నాం. పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చడానికి మేం ప్రయత్నిస్తున్నాం. దీర్ఘకాలిక ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి బాండ్ మార్కెట్లను మరింత చురుగ్గా చేయడానికి కూడా చర్యలు తీసుకుంటున్నాం. బాండ్లను కొనుగోలు చేయడం, అమ్మడం వంటి ప్రక్రియను సులభతరం చేస్తున్నాం. దీర్ఘకాలిక వృద్ధికి దోహదపడే బాండ్ మార్కెట్ సంస్కరణలను మనం చూడాలి. స్థిరమైన విదేశీ మూలధనాన్ని ఆకర్షించడానికి మనం సరికొత్త సాధనాలను తీసుకురావాలి. ప్రభుత్వం, పరిశ్రమ, ఆర్థిక సంస్థలు, విద్యాసంస్థల మధ్య ఉమ్మడి వెంచర్‌గా స్పష్టమైన సంస్కరణ భాగస్వామ్య చార్టర్‌ను అభివృద్ధి చేయాలి" అదేవిధంగా పరిశ్రమలు నూతన ఉత్సాహంతో ముందుకు రావాలని ప్రధాని మోదీ కోరారు. 2026-27 బడ్జెట్‌లో ప్రకటించిన అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

ప్రభుత్వం, పరిశ్రమలు, ఆర్థిక సంస్థలు, విద్యా సంస్థల మధ్య సమన్వయం కోసం 'రిఫార్మ్ పార్ట్‌నర్‌షిప్ చార్టర్' రూపొందించాలని ప్రధాని ప్రతిపాదించారు.

2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ పత్రం కీలకపాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# 'న్యాయ వ్యవస్థపై నేను పెట్టుకున్న నమ్మకం నిలబడింది'

దిల్లీ మద్యం పాలసీ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుపై కవిత మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో కడిగిన ముత్యంలా బయటకు వస్తానని తెలంగాణ ప్రజలకు తాను మొదటి నుంచీ చెబుతున్నానని ఆమె గుర్తు చేశారు. అందరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ కోర్టు తీర్పును వెలువరించిందని తెలిపారు. న్యాయ వ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని కవిత వివరించారు. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని తాను ఎన్నోసార్లు చెప్పానన్నారు. ఈ కేసు వల్ల తాను, తన కుటుంబం 5 నెలల పాటు క్షోభ అనుభవించామన్నారు.

కష్ట సమయంలో తనకు అండగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తానని పేర్కొన్నారు. తన కుటుంబానికి దూరమై, 5 నెలలు జైలులో గడిపిన సమయాన్ని ఎవరు తిరిగిస్తారని ఆమె ప్రశ్నించారు. కోర్టు తీర్పు రాకుండానే కొందరు అనుచితంగా మాట్లాడారని మండిపడ్డారు. "మేము ముందు నుంచి ఏదైతే తెలంగాణ ప్రజలకు చెబుతూ వచ్చామో అదేవిధంగా ఇవాళ కోర్టు అందరినీ నిర్దోషులుగా విడుదల చేయడం జరిగింది. ఈ దేశంలో న్యాయవ్యవస్థపై నేను పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముకాకుండా కాపాడింది. రాజకీయపరంగా కేసు పెట్టారని నేను పదే పదే చెప్పిందే నిజమైంది. కడిగిన ముత్యంలా బయటకు వస్తానని నేను ఇంతకు ముందే చెప్పాను. అదేవిధంగా రావడం జరిగింది. నేను జైలులో ఉన్న సందర్భంలో కార్యకర్తలు అనేక సార్లు వారి సొంత డబ్బులు ఖర్చు చేసి దిల్లీకి వచ్చి నాకు, నా కుటుంబానికి అండగా నిలబడ్డారు. వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను"

**సరైన ఆధారాలు లేకుండానే కేసులో ఇరికించారు :** విచారణ సందర్భంగా సరైన ఆధారాలు లేకుండానే ఈ కేసులో పేర్లు చేర్చారని విచారణ సందర్భంగా సీబీఐపై రౌస్ అవెన్యూ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని మండిపడింది. నిందితులు తప్పు చేశారనటానికి సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. తగిన ఆధారాలు లేకుండానే కేసులో ఇరికించారని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఈ విషయంలో సీబీఐ అధికారులపైనే దర్యాప్తు జరగాలని అభిప్రాయపడ్డారు. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా ఇతర నిందితులందరిపై సీబీఐ కేసులు కొట్టివేసింది. నిందితుల డిశ్చార్జ్ పిటిషన్లపై కోర్టులో 45 రోజుల పాటు వాదనలు సాగాయి.

**నాకు ఈ కేసుతో సంబంధం లేదని ఎన్నోసార్లు చెప్పా :** దిల్లీ మద్యం కేసులో తనకు ఏమాత్రం సంబంధం లేదని ఎన్నోసార్లు చెప్పానని, తాను అన్నదే నిజమని ఇవాళ కోర్టు తీర్పుతో తేలిందని కవిత అన్నారు. కొన్ని నెలలపాటు జైలులో ఉంచి మానసికంగా వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు తెలకుండానే వ్యక్తిత్వ హననం చేశారని మండిపడ్డారు. తనపై పెట్టిన కేసువల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నట్లుగా తన అన్న కేటీఆర్ పోస్టుచేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి తాను కారణమా? అని ఆమె కేటీఆర్‌ను ప్రశ్నించారు. ప్రజలకు ఇళ్లు ఇవ్వకపోవటం, ఉద్యోగాలు ఇవ్వకపోవటం బీఆర్ఎస్ ఓటమికి కారణమన్నారు.

**మూడు నెలల్లో కొత్తపార్టీ పెడుతున్నా :** అభ్యర్థులను మార్చకుండా మళ్లీ వాళ్లకే టికెట్లు ఇవ్వటం బీఆర్ఎస్ ఓటమికి ఓ కారణమని కవిత అన్నారు. దోపిడీదారులకే మళ్లీ టికెట్లు ఇచ్చి ప్రజలపై రుద్దే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అన్నింటికంటే ముఖ్యంగా వారి అహంకార ధోరణే పార్టీ ఓటమికి కారణమన్నారు. ఇవాళ కోర్టు తీర్పును వారికి అనుకూలంగా మార్చుకుని మాట్లాడుతున్నారన్నారు. బీఆర్ఎస్ ఓటమిని తన మెడలో వేయాలని చూడటం కరెక్ట్ కాదన్నారు. మరో మూడు నెలల్లో కొత్త పార్టీ పెట్టబోతున్నానన్నారు. తనపై పెట్టిన కేసులపై మూడేళ్లుగా ఒంటరిగానే పోరాడుతున్నానని కవిత తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి నాకు ఎప్పుడూ మద్దతు రాలేదన్నారు. పార్టీ పెట్టే ముందే కోర్టు తీర్పు రావటం సంతోషకరమన్నారు.

# లిక్కర్ స్కాం కేసులో కవితకు క్లీన్ చిట్... కేటీఆర్ స్పందన

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితకు కోర్టులో న్యాయం జరిగిందని, ఇదే విధంగా తమ పార్టీ నేతలపై పెట్టిన ప్రతి ఒక్క అక్రమ కేసు వీగిపోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కల్పిత ఆరోపణలతో సృష్టించిన ఈ కేసు ద్వారా బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా దెబ్బతీశారని ఆయన ఆరోపించారు.

ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. కేటీఆర్ తన ప్రకటనలో, "లిక్కర్ స్కాం అనే కట్టుకథతో కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కూల్చేశారు. అదే కథనాన్ని అడ్డం పెట్టుకుని అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను రాజకీయంగా నష్టపరిచారు.

ఈరోజు కోర్టులో కవిత గారికి న్యాయం జరిగింది. ఇదే స్ఫూర్తితో మా నేతలపై బనాయించిన ప్రతి కేసు అబద్ధమని, రాజకీయ ప్రేరేపితమని, కల్పితమని త్వరలోనే రుజువవుతుంది" అని పేర్కొన్నారు. ఆ నిజం నిలదొక్కుకునే వరకు కాంగ్రెస్, బీజేపీల నుంచి నిరాధార ఆరోపణలు, దుష్ప్రచారం కొనసాగుతూనే ఉంటాయని అన్నారు.

ప్రధాన పార్టీలు చేసే ఆరోపణలకు మీడియా ట్రయల్స్ తోడై తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు.

"దురదృష్టవశాత్తు ఇదే 'న్యూ ఇండియా'లో కొత్త ధోరణిగా మారింది. ఇక్కడ ఆధారాలతో పనిలేదు, ఆరోపణలు చేస్తే చాలు. న్యాయ ప్రక్రియ స్థానంలో మీడియా కథనాలు ప్రచారం పొందుతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ, ఎన్ని కుట్రలు చేసినా, ఎంత దుష్ప్రచారం చేసినా చివరికి న్యాయమే గెలుస్తుందని, తమపై మోపిన కేసులన్నీ అవాస్తవాలని తేలిపోవడం ఖాయమని కేటీఆర్ స్పష్టం చేశారు.

# తమిళనాడులో ప్రజాస్వామ్యానికి గొప్ప చరిత్ర

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాష్ట్ర రాజకీయ పార్టీలతో కీలక సమావేశం నిర్వహించారు. చెన్నైలో జరిగిన ఆ సమావేశంలో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీల ప్రతినిధులు పాల్గొని పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఎన్నికలను ఒకే దశలో నిర్వహించాలని ఎక్కువ పార్టీలు కోరినట్టు అధికారులు తెలిపారు. డబ్బు, బహుమతుల ప్రలోభాలకు కట్టడి విధించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

**అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా!**

ఈ సమావేశాన్ని భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిషనర్‌లతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్, ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణ, భద్రత, సిబ్బంది శిక్షణ, ఈవీఎంల నిర్వహణ, చట్టవ్యవస్థ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను సమీక్షించారు.

**కఠిన చర్యలు తప్పవు**

రాజకీయ పార్టీలు ఎన్నికల్లో డబ్బు ప్రభావం, ఉచిత పథకాల పంపిణీ వంటి అక్రమాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరాయి. అక్రమాల నివారణకు ఫ్లయింగ్ స్క్వాడ్ల సంఖ్యను పెంచాలని కూడా సూచించాయి. దీనిపై స్పందించిన సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికలు ఎప్పటికీ చట్టబద్ధంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ప్రలోభాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఎన్నికలను ప్రజాస్వామ్య పండుగలా!**

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజాస్వామ్య సంప్రదాయాల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. తమిళనాడుకు ప్రజాస్వామ్యంలో గొప్ప చరిత్ర ఉందని, ప్రాచీన కాలంలోనే కుడవోలై విధానం అమల్లో ఉండేదని గుర్తుచేశారు. ఇది ప్రపంచానికి ఆదర్శమని చెప్పారు. ఇటీవల 72 దేశాల ప్రతినిధులతో అంతర్జాతీయ సమావేశం నిర్వహించి, తమిళనాడులో శతాబ్దాల క్రితమే అమలులో ఉన్న ఎన్నికల విధానం గురించి వివరించామని తెలిపారు. ఎన్నికలను ప్రజాస్వామ్య పండుగలా జరుపుకోవాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

**ఓటర్ల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యం**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా సాగుతోందని ఆయన తెలిపారు. అర్హులెవరూ తప్పిపోకూడదని, అనర్హులెవరూ జాబితాలో చేరకూడదనే లక్ష్యంతో చర్యలు చేపట్టామని చెప్పారు. తమిళనాడులో అమలు చేస్తున్న విధానం దేశానికి మోడల్‌గా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు. ఎన్నికల నిర్వహణలో ఓటర్ల సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 75 వేల పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించనున్నారు. వృద్ధులు, వికలాంగులు, గర్భిణులకు ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. పోలింగ్ కేంద్రాలు అందరికీ సులభంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం మరింతగా!**

ఎన్నికల పారదర్శకతను పెంచేందుకు కొత్త చర్యలు తీసుకున్నట్టు సీఈసీ వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపును ఈవీఎంల లెక్కింపుకు ముందే పూర్తి చేయనున్నారు. ప్రతి నియోజకవర్గంలో తప్పనిసరిగా వీవీప్యాట్ స్లిప్‌ల లెక్కింపు జరుగుతుందని స్పష్టం చేశారు. లెక్కింపు అనంతరం అభ్యర్థులు ఫీజు చెల్లించి ఏడు రోజుల లోపు ఈవీఎంలను వీవీప్యాట్‌లతో సరిపోల్చుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. దీనివల్ల ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతుందని చెప్పారు.

**పక్షపాతం లేకుండా విధులు**

ఇటీవల జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఐజీలు, డీఐజీలు, వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించినట్టు తెలిపారు. చట్టవ్యవస్థ పటిష్టంగా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అధికారులు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా, పక్షపాతం లేకుండా విధులు నిర్వర్తించాలని కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమాలను ఉల్లంఘించిన వారిపై జీరో టాలరెన్స్ విధానం పాటిస్తామని హెచ్చరించింది. ఇదిలా ఉండగా, ఎన్నికల తేదీల నిర్ణయంలో పండుగల తేదీలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని రాజకీయ పార్టీలు కోరాయి. దీనిని పరిశీలిస్తామని సీఈసీ హామీ ఇచ్చారు. మొత్తానికి రాబోయే అసెంబ్లీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి సన్నాహాలు జరుగుతున్నాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. రాష్ట్ర ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోవడం లేదని ఆ లేఖలో విమర్శించారు. ఎన్నికలకు ముందు హామీలివ్వడం, ఆ తర్వాత మాట తప్పడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. రైతు భరోసా నిధులు ఇప్పటి వరకు జమ చేయలేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తికాగానే రైతు భరోసా నిధులు వేస్తామని మిర్యాలగూడ వేదికగా ఫిబ్రవరి 4న మీరే ప్రకటించారు, మీ మాటను మీరే విస్మరిస్తే ఎలా అని ముఖ్యమంత్రిని నిలదీశారు.



లక్షలాది మంది రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. మూడో విడతతో కలిపి రూ.27 వేల కోట్ల బకాయిలు ఇవ్వాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. తక్షణమే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. నిధులు విడుదల చేయకుంటే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

పేదల ఇళ్లను కూల్చడంలో రేవంత్ రెడ్డి ఉత్సాహం చూపిస్తున్నారని బండి సంజయ్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో కేసీఆర్‌ను మించిపోయారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరిపించే దమ్ము ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# హైడ్రా పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారు: ఈటల రాజేందర్ ఆగ్రహం

- రేవంత్ రెడ్డి ఆగడాలకు రాహుల్ గాంధీ అడ్డుకట్ట వేయాలన్న ఈటల రాజేందర్
- మూసీ పునరుజ్జీవం పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరిక
- మధు రిట్జ్ అపార్టుమెంట్ వాసులకు అండగా నిలబడతామని హామీ



హైడ్రా పేరుతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కానీ పెద్దల జోలికి వెళ్లడం లేదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగడాలకు కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ ఆయన మీడియాతో మాట్లాడుతూ, మూసీ పునరుజ్జీవనం పేరుతో నిరుపేదలు, సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మధు రిట్జ్ అపార్టుమెంట్ వాసులకు తాము అండగా నిలబడతామని ఈటల హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్నందుకు పేదలకు మంచి జరిగే పనులు చేయాలి తప్ప వారిని ఇబ్బందులకు గురిచేయవద్దని హితవు పలికారు. ప్రభుత్వం మూడు నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్సుమెంట్స్ బకాయిలు క్లియర్ చేయకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలేజీలు ఇబ్బంది పడుతున్నాయని వాపోయారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం విశ్రాంత ఉద్యోగులు ఈ వయస్సులో సచివాలయం చుట్టు చెప్పులు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలతోనే ఖమ్మంలో ఇళ్లను కూల్చివేస్తున్నామని జిల్లా కలెక్టర్ చెబుతున్నారని, న్యాయస్థానాలు కూడా పేదల జీవితాలను దృష్టిలో ఉంచుకుని తీర్పులు ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఖమ్మంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదలు 40 నుంచి 50 ఏళ్ల క్రితం ఇళ్లు నిర్మించుకుని ఉంటున్నారని, అలాంటి ఇళ్లను నేలపట్టం చేశారని మండిపడ్డారు.

# రాజ్యసభ రేసు: తెలంగాణలో రెండో సీటుపై కాంగ్రెస్ ఉత్కంఠ

- రాజ్యసభ ఎన్నికలపై కాంగ్రెస్ ప్రత్యేక కసరత్తు
- సామాజిక సమీకరణాల కన్నా 'ఫైర్‌పవర్' ఉన్న నేతలకే ప్రాధాన్యం
- పలు రాష్ట్రాల్లో సీట్ల కోసం తీవ్రంగా లాబీయింగ్ చేస్తున్న ఆశావహులు
- అభ్యర్థుల ఎంపికపై అధిష్ఠానందే తుది నిర్ణయం

పది రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాలకు మార్చి 16న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ అధిక స్థానాలు గెలుచుకోవడం ఖాయంగా కనిపిస్తుండగా, కాంగ్రెస్ పార్టీకి కేవలం ఐదు సీట్లు దక్కే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, పరిమిత సంఖ్యలో ఉన్న స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ తీవ్రంగా కసరత్తు చేస్తోంది. ఈసారి సామాజిక సమీకరణాల కంటే, ప్రభుత్వానికి గట్టిగా గళం వినిపించే 'ఫైర్‌పవర్' ఉన్న నేతలకే పెద్దపీట వేయాలని పార్టీ అధిష్ఠానం భావిస్తున్నట్టు తెలుస్తోంది.

తెలంగాణలో కాంగ్రెస్‌కు రెండు సీట్లు దక్కే అవకాశం ఉండటంతో ఇక్కడ పోటీ ఆసక్తికరంగా మారింది. ఒక రాజ్యసభ స్థానం గెలవాలంటే 40 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. కాంగ్రెస్‌కు 66 మంది సొంత ఎమ్మెల్యేలతో పాటు, ఒక లెఫ్ట్, ఏడుగురు ఎంఐఎం ఎమ్మెల్యేల మద్దతుతో బలం 74కు చేరింది. దీంతో ఒక సీటు సులభంగా గెలుచుకోనుంది. అయితే, రెండో సీటు కోసం బీఆర్ఎస్‌తో గట్టి పోటీ తప్పకపోవచ్చు. బీఆర్ఎస్‌కు 36 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 8 మంది ఉన్నారు. ఇక్కడి నుంచి సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నాయి.

ఛత్తీస్‌గఢ్‌లో ఒక స్థానం కోసం టీఎస్ సింగ్ డియో, మోహన్ మార్కం వంటి దాదాపు 20 మంది నేతలు పోటీ పడుతున్నారు. హరియాణాలో కూడా ఒకే సీటు ఉండటంతో రాజ్ బబ్బర్, పవన్ ఖేరా, సుప్రియా శ్రీనతే వంటి వారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు సీనియర్ నేత ఆనంద్ శర్మ వైపు మొగ్గు చూపుతుండగా, మాజీ సీఎం వీరభద్ర సింగ్ భార్య ప్రతిభా సింగ్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం కాంగ్రెస్ అధిష్ఠానానిదే. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చర్చించి ఈ వారాంతంలోగా అభ్యర్థుల జాబితాను ఖరారు చేసే అవకాశం ఉంది. దీంతో ఎవరికి అవకాశం దక్కుతుందనే దానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

# ప్రైవేట్ ఉద్యోగికి రూ. 14.8 లక్షల టోకరా



**సిటీబ్యూరో :** సైబర్‌నేరగాళ్లు ఓ ప్రైవేట్ ఉద్యోగికి టోకరా వేశారు. మేడపల్లికి చెందిన బాధితుడి ఫోన్ నంబర్‌కు సైబర్ నేరస్తులు ఎల్‌కేపీ వీఐపీ వన్ టూ వన్ సర్వీస్ గ్రూప్, ఎల్‌కేపీ-77 అడ్వయిజరీ గ్రూప్‌ల పేర్లతో ఉన్న వాట్సాప్ గ్రూప్‌లకు యాడ్ చేశారు. బాధితుడు ఎల్‌కేపీఎన్ హెచ్‌డబ్ల్యూఎల్ పేరుతో ఉన్న యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నాడు.

అనంతరం ఆ యాప్ అడ్మిన్‌గా చెప్పుకొంటూ ఓ వ్యక్తి ఫోన్ చేసి 'మేమందరం స్టాక్ ట్రేడింగ్‌లో సంపాదిస్తున్నా'మని.. మీరు కూడా ఈజీగా డబ్బు సంపాదించుకోవచ్చంటూ సూచనలు చేశారు. బాధితుడు ఆ యాప్‌లో తన ఖాతాను తెరిచి మొదట రూ. 11 వేలు వెచ్చించి.. స్టాక్స్ కొనుగోలు చేశాడు. దఫ దఫాలుగా రూ. 14.95 లక్షలు అందులో పెట్టుబడి పెట్టి మోసపోయాడు. కేవలం 11600 మాత్రమే విత్ డ్రా చేయగలిగాడు.

మిగతా సొమ్ము రూ. 14.84 లక్షలను సైబర్‌నేరగాళ్లు కాజేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మల్కాజిగిరి సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# జె ఎన్ యూ లో విద్యార్థులపై దాడి హేయమైన చర్య: ఎస్ఎఫ్ఐ.

**వీసీ తక్షణమే రాజీనామా చేయాలి.**

**ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నిరసనలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్,**

సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 27/.

వికారాబాద్.దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)లో విద్యార్థులు, అధ్యాపకులపై జరిగిన అమానుష దాడిని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోనీ ఎన్టీఆర్ ప్రధాన కూడలి వద్ద ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

**కేంద్ర ప్రభుత్వ అండతోనే దాడులు: అక్బర్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి).**

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అండతోనే క్యాంపస్‌లలో ఏబీవీపీ గూండాలు స్వైరవిహారం చేస్తున్నారని మండిపడ్డారు. ముసుగులు ధరించి విద్యార్థినుల హాస్టళ్లలోకి చొరబడి, ఇనుప రాడ్లతో దాడి చేయడం పిరికిపంద చర్య అని విమర్శించారు.




ప్రశ్నించే గొంతుకలను హింసతో అణచివేయలేరని, విద్యార్థి లోకం ఈ దాడులను ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అలాగే విద్యార్థి నాయకుల బహిష్కరణ ఎత్తివేయాలివిద్యార్థులు తమ విద్యార్థి సంఘాన్ని ఎన్నికల తమ ప్రతినిధులను ఎన్నుకున్నారని వి.సి.ని వైఖరిని ప్రశ్నించినందుకు వారిని క్యాంపస్ నుండి బహిష్కరణ చేయడం దుర్మార్గపు చర్య తక్షణమే వారిపై బహిష్కరణ ఎత్తివేయాలి లేకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తాము.వీసీకి పదవిలో ఉండే అర్హత లేదు,క్యాంపస్‌లో గంటల తరబడి హింస జరుగుతున్నా, పోలీసులు చూస్తూ ఉండిపోయారని, యూనివర్సిటీ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని ధ్వజమెత్తారు. విద్యార్థులకు కనీస రక్షణ కల్పించలేని వీసీకి ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని, ఆయన వెంటనే వైదొలగాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ జిల్లా కమిటీ సభ్యులు సిద్ధు, రవి, వంశీ ,కార్తీక్ శివ తదితరులు పాల్గొన్నారు

# నిష్ఠతో చదివితే విజయం తథ్యం..












**పదవ తరగతి విద్యార్థులకు సొంత నిధులతో పరీక్ష సామాగ్రి పంపిణీ..**

**ఎమ్మెల్యే జిఎంఆర్**

సమస్త ప్రక్షణం – గుమ్మడిదల

పదవ తరగతి విద్యార్థులు నిష్ఠతో చదివితే విజయం తథ్యమని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు ఇష్టంతో చదివి చదువుకున్న పాఠశాలకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు గ్రామానికి మండలానికి మంచి పేరును తీసుకురావాలని సదుద్దేశంతో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం గుమ్మడిదల జిఎస్ఎల్ గార్డెన్ లో గుమ్మడిదల, జిన్నారం, బొల్లారం పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తన సొంత నిధులతో ఏర్పాటుచేసిన వ్యక్తిత్వ వికాస తరగతులను శుక్రవారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని ఈ సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు ప్రతి సంవత్సరం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. చదువుతోపాటు క్రమశిక్షణ కూడా అత్యంత ముఖ్యమని.. జీవితంలో ఎదగడానికి ఇవి ఎంతగానో తోడ్పడుతాయని తెలిపారు విద్యార్థులకు తన సొంత నిధులతో పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య రెడ్డి, నూతన మున్సిపల్ కౌన్సిలర్స్, ఎంపీడీవో ఉమాదేవి, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ఏజాజ్ అహ్మద్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఉత్తమ విద్యావంతులను సిజిఆర్ ట్రస్ట్ తరపున ప్రత్యేక ప్రోత్సాహకాలను అందజేస్తాం...

**సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి..**

సమస్త ప్రక్షలనం – గుమ్మడిదల

గుమ్మడిదల మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు మండల ఉత్తమ విద్యావంతులను సిజిఆర్ ట్రస్ట్ తరపున ప్రత్యేక ప్రోత్సాహకాలు అందజేస్తామని ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం గుమ్మడిదల జిఎస్ఎన్ గార్డెన్ లో ఏర్పాటు చేసినటువంటి పదవ తరగతి విద్యార్థులకు



ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా మోటివేషన్ తరగతులను నిర్వహించిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సిజిఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని ముఖ్యంగా మండల ఉత్తమ విద్యావంతులను గుర్తించి ప్రస్తుతం ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తామని సూచించారు పాఠశాలల విద్యార్థులు ఆత్మస్థైర్యాంతో చదువుకొని అనుకున్న లక్ష్యానికి చేరువ కావాలని సూచించారు పదవ తరగతి పరీక్ష అనేది మొదటి మెట్టని ఇక్కడి నుండి ప్రణాళిక బద్ధంగా చదువుకుంటే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే దిశగా అడుగులు పడతాయని సూచించారు విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అందిస్తామని తెలిపారు

## 109 ప్రభుత్వ భూమి కబ్జా రైతులకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతాం... రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



సమస్త ప్రక్షాళనం – గుమ్మడిదలగుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 109లో లావణ పట్టా భూములతో పాటు కబ్జా రైతుల భూములను కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కబ్జా రైతులకు నష్టపరిహారం అందించే వరకు పోరాడుతూనే ఉంటామని డిమాండ్ చేశారు కబ్జాలో ఉంటూ పంటలు పండించుకునే నిరుపేద రైతులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. స్వాధీనం చేసుకున్న ప్రతి రైతుకు సమాన పరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం దిగివచ్చి సామాన్య రైతు కుటుంబాలకు న్యాయం జరగకుంటే త్వరలోనే నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు ఏది జరిగినప్పటికీ ప్రస్తుతం కబ్జాలో ఉన్నటువంటి రైతులకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతామన్నారు.

## విద్య కమీషన్ ఇచ్చిన రిపోర్ట్ లో ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువ.... అనే వాక్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము...మరియు ఇది అనుచితం ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనం దేశ భవిష్యత్తు కు పెట్టుబడి



సమస్త పక్షాళనం: మెదక్ జిల్లా నర్సాపూర్ ఫిబ్రవరి 27/నిన్న విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వంకు అందించిన ఎడ్యుకేషన్ పాలసీ పర్ తెలంగాణ, 2026 సుదీర్ఘ రిపోర్టులో ఉపాధ్యాయులకు వేతనాలు మార్కెట్ ప్రమాణాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయి అనే వ్యాఖ్యానం పూర్తిగా అనుచితమైనది మరియు వాస్తవాలకు విరుద్ధమైనది. అని నేడు ౖాఞఖ యా మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు మేడి సతీష్ రావు, సామాన్య నాయక్ గార్లు ఖండించడం జరిగిందిఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే వ్యక్తులు. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే బాధ్యత వారి భుజాలపై ఉంటుంది. అలాంటి మహత్తర సేవ చేస్తున్న ఉపాధ్యాయుల జీతాలను "ఎక్కువ" గా పేర్కొనడం వారి కృషిని తక్కువ చేసి చూపించే ప్రయత్నమే అవుతుంది.జీతాలు అనేవి సాధారణంగా ధరల పెరుగుదల (ద్రవ్యోల్బణం)కు అనుగుణంగా సవరించబడతాయి. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంధన వ్యయం, గృహ వసతి ఖర్చులు వంటి అంశాలు పెరుగుతున్నప్పుడు ఉద్యోగుల జీవన వ్యయం కూడా పెరుగుతుంది. అందువల్ల జీతాల్లో సవరణలు చేయడం సహజమైన పరిపాలనా ప్రక్రియ.ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల జీతాలను "అత్యధికం"గా పేర్కొంటూ రిపోర్ట్ లో పెట్టడం సముచితం కాదు. ఇది వారి వాస్తవ పరిస్థితులను, బాధ్యతలను, అర్హతలను పరిగణనలోకి తీసుకోని వ్యాఖ్యగా భావించవచ్చు.. వారు మార్కెట్ ప్రమాణాలను అని భావించిన పాఠశాలలు చెల్లించాల్సిన భత్యాలు తక్కువ చెల్లిస్తూ చేస్తున్న అన్యాయం గురించి మాట్లాడితే బాగుండేది.

ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పేవారే కాదు; భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే బాధ్యతను నిర్వహిస్తున్నారు. నాణ్యమైన విద్య ఇవ్వాలంటే ముందుగా ఉపాధ్యాయ వృత్తిని ఆకర్షణీయంగా, గౌరవప్రదంగా మార్చాలి. సరైన వేతనం ఇవ్వడం అనేది ఖర్చు కాదు ఃఅది దేశ భవిష్యత్తులో పెట్టుబడి.సరైన మరియు గౌరవప్రదమైన జీతభత్యాలు ఉన్నప్పుడే నిష్ణాతులు, ప్రతిభావంతులు, తెలివైన యువత ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వృత్తి స్థిరత్వం, ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం ః ఈ మూడు అంశాలు కలిసే ఒక మంచి ఉపాధ్యాయ వ్యవస్థ ఏర్పడుతుంది. తక్కువ వేతనం, అధిక బాధ్యతలు ఉన్న వృత్తిని ప్రతిభావంతులు ఎంచుకోవడానికి ఆసక్తి చూపరు. ఫలితంగా విద్యా రంగంలో నాణ్యత తగ్గే ప్రమాదం ఉంటుంది.

ఉపాధ్యాయులకు పదోన్నతులు సీనియారిటీ ద్వారా కాకుండా పారామీటర్ల ద్వారా అనడం అర్థరహితం.....అవగాహన రాహిత్యం....మరియు సర్వీస్ రూల్స్ కు పూర్తి గా వ్యతిరేకం దాదాపు నియామకం అయిన కేడర్ లోనో లేక దాదాపు రెండు దశాబ్దాలు (సుమారు 20 సం రాలకు కూడా రాని పదోన్నతి )సర్వీస్ చేస్తే కానీ పదోన్నతి రాని ఉపాధ్యాయులకు పదోన్నతి సీనియారిటీ కాకుండా పారామీటర్ ల ఆధారంగా పదోన్నతి అనేదానినిౖాఞఖ యా సంఘం వ్యతిరేకిస్తుంది. ఎవీ పోస్టులకు 50% నియామకం ద్వార నీయమించడాన్ని కూడా వ్యతిరేకిస్తున్నాంఅనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు ఒక పాఠశాలను సమర్థవంతంగా నడపగలరు అందుకే ప్రస్తుతం ఉన్న సర్వీస్ రూల్స్ ప్రకారం ప్రధానోపాద్యాయుల పోస్టులనుకేవలం పదోన్నతి ద్వారా మాత్రమే భర్తీ చేస్తున్నారు.. అలాగే కొనసాగించడం సమంజసం.. అలాగే కొనసాగించాలని కోరుతున్నాము. వీఞా , ప్రిన్సిపాల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తదితర పోస్టులు కు అనుభవం వలన ఇచ్చే పదోన్నతులు ..ఈ మార్పునుౖాఞఖ యా సంఘం వ్యతిరేకిస్తుంది ఉపాధ్యాయుల అర్హతల నిర్ణయ అధికారం చీజుజు కి ఉంది దానిని ఎలా మార్పు చేస్తారు...?ఉపాధ్యాయుల అర్హతలకు సంబంధించి చీజుజు National Council For Teacher Education) అనేది భారత ప్రభుత్వం స్థాపించిన జాతీయ స్థాయి విద్యా శిక్షణ సంస్థ సూచించిన విధంగా ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులు కలిగి ఉన్నారు.. తదుపరి నియామకం కూడా వాటి ఆధారంగానే జరగాలనిౖాఞఖూ డిమాండ్ చేస్తుంది.

# గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధుల మంజూరి...

# వీరారెడ్డిపల్లిలో 25 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు...

## ఎమ్మెల్యే జిఎంఆర్





**సమస్త ప్రక్షాళనం – గుమ్మడిదల** గుమ్మడిదల మండలం పరిధిలోని గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నామని పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు శుక్రవారం మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి పరిధిలోని మొల్లగూడెం మండల ప్రాథమిక పాఠశాలలో 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు, వీరారెడ్డి పల్లి నుండి ముళ్ళగూడెం వరకు 15 లక్షలతో చేపట్టనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల అమలకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు తీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుద్ధుల దుర్గ నర్సింగరావు, మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో ఉమాదేవి, సీనియర్ మాజీ ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెకానికల్ బాజా సే ఇండియా

# 2026 రెండొవ రోజు డైనమిక్ పోటీల నిర్వహణ"











**సమస్త ప్రక్షాళనం/నర్సాపూర్:** బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ), నర్సాపూర్‌లో మెకానికల్ బాజా సే ఇండియా 2026 రెండొవ రోజు వివిధ విభాగాల్లో బగ్గీల శక్తి సామర్థత పోటీ పరీక్షలు నిర్వహించటం జరిగిందని ఎం బాజా సే ఇండియా కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ, ప్రొఫెసర్ అఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్ తెలియపరిచారు.

రెండో రోజు ఉత్సాహభరిత వాతావరణంలో విద్యార్థులు తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలను యాక్సిలెరోటిన్, స్లెడ్ పుల్, మానెటవేరాబిలిటీ, సస్పెన్షన్ & ట్రాక్షన్ వంటి కీలక పరీక్షల్లో బగ్గీల జట్లు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించాయి.

యం బాజా 2026 సహ-కన్వీనర్ శ్రీమతి లలితా పాత్ర గారు మాట్లాడుతూ, "విద్యార్థి జట్లు ఒకే రోజు టెక్నికల్ ఇన్‌స్పెక్షన్లు, కాస్ట్, వాలిడేషన్, సస్టైనబిలిటీ, ఇన్నోవేషన్ వంటి స్టాటిక్ ఈవెంట్లను సమర్థంగా నిర్వహించడంతో పాటు స్లెడ్ పుల్, మానెటవేరాబిలిటీ, సస్పెన్షన్ & ట్రాక్షన్ వంటి డైనమిక్ పరీక్షలను సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించామని చెప్పారు.

టెక్నికల్ ఇన్‌స్పెక్షన్ లో భాగంగా భద్రతా తనిఖీల కోసం జట్లు తమ వాహనాలను నిర్దేశిత నియమాల ప్రకారం పరిశీలించిన అనంతరం సాయంత్రం వరకు 36 జట్లు టెక్నికల్ ఇన్‌స్పెక్షన్‌ను విజయవంతంగా పూర్తి చేశాయి.

బ్రేక్ టెస్ట్ టెక్నికల్ ఇన్‌స్పెక్షన్ పూర్తి చేసిన జట్లు బ్రేక్ టెస్ట్‌కు అర్హత సాధించాయి. 100 అడుగుల దూరంలో 40 కిమీ/గం వేగంతో వాహనం నడిపి, ఫినిష్ లైన్ వద్ద నాలుగు చక్రాలనూ లాక్ చేయడం ఈ పరీక్షలో ముఖ్య ప్రమాణం. రెండో రోజు ముగిసే సమయానికి 17 జట్లు బ్రేక్ టెస్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసి తదుపరి డైనమిక్ ఈవెంట్ల లోనికి ప్రవేశించాయి. భద్రతా తనిఖీలు పూర్తి చేసిన జట్లు స్లెడ్ పుల్, యాక్సిలరేషన్, యుక్తి, సస్పెన్షన్ మరియు ట్రాక్షన్ వంటి డైనమిక్ ఈవెంట్లలో పాల్గొన్నాయి.

ద్రోణాచార్య ఫ్యాకల్టీ అడ్వైజర్ల అవార్డు కోసం నిర్వహించిన గ్రూప్ చర్చల అనంతరం ఎంపికైన అధ్యాపకులకు ఈరోజు ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా బాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి శ్రీ జతిన్ గార్గ్ మాట్లాడుతూ, "మెకానికల్ బాజా సే ఇండియా లో పాల్గొనే అన్ని జట్లకు కొత్త హోండా +ి430 ఇంజిన్‌ను పరిచయం చేయడం ఆనందంగా ఉంది. హోండా ఇండియా పవర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ విద్యార్థులకు సబ్సిడీ ధరలో ఈ ఇంజిన్‌ను అందిస్తోంది. 425 సీసీ సామర్థ్యంతో కూడిన +ి430 ఇంజిన్ 3600 తీజూఎ వద్ద 12.87 న్రా శక్తిని, 2500 తీజూఎ వద్ద 27.7 చీఎ గరిష్ఠ టార్క్‌ను అందిస్తుంది. ఇది ఆఫ్-రోడ్ పరిస్థితుల్లో అద్భుత పనితీరు, దీర్ఘకాలిక నమ్మకాన్ని కల్పిస్తుంది. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న సూత్రాలను వాస్తవ ప్రపంచ ఇంజనీరింగ్ పరిష్కారాలుగా మార్చగలరని మేము విశ్వసిస్తున్నాము," అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, శ్రీ బాలాజ్ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి ప్రాణం విలువైనదే రోడ్డు భద్రతలో

# నిర్లక్ష్యం ప్రాణాంతకం, పరిగిలో

# 'అరైవ్‌ఉఅలైవ్ అవగాహన సదస్సులో

# పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా,




సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 27/పరిగి. తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'అరైవ్ ఉ అలైవ్ కార్యక్రమంలో భాగంగా, నేడు పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని శారద గార్డెన్స్‌లో భారీ రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ముఖ్య అతిథిగా హాజరై, కొడంగల్ చౌరస్తా నుండి శారద గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించి,ఇట్టి అవగాహనా కార్యక్రమం లో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా పరిగి సబ్ డివిజన్ పరిధిలోని వివిధ రవాణా సంఘాలకు చెందిన డ్రైవర్లకు ప్రముఖ కంటి ఆసుపత్రి మాక్స్ విజన్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోడులను పంపిణీ చేశారు. డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణే రహదారి భద్రతకు మూలమని ఈ సందర్భంగా ఎస్పీ గారు స్పష్టం చేశారు.

ఈ సదస్సులో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రతి పౌరుడు క్షేమంగా తన గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతోనే 'అరైవ్ ఉ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు అనాథలవుతున్నాయని, ముఖ్యంగా వృత్తిపరమైన డ్రైవర్లు తమ ఆరోగ్యం పట్ల, ముఖ్యంగా కంటి చూపు పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "నిద్రలేమి, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడమే మెజారిటీ రోడ్డు ప్రమాదాలకు కారణం. వాహనం నడిపే సమయంలో క్రమశిక్షణ పాటిస్తే మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలము" అని డ్రైవర్లను ఉద్దేశించి తెలిపారు.

కంటి చూపులో లోపాలు ఉన్న డ్రైవర్లకు ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని, అందువల్ల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, సూచించిన కళ్లజోడులను తప్పనిసరిగా వినియోగించాలని ఎస్పీ గారు కోరారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయడంతో పాటు, వాహనాలకు రిఫ్లెక్టర్ స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ భారీ అవగాహన కార్యక్రమంలో ఆటో, కార్, బస్సు, లారీ మరియు హెవీ వెహికల్ డ్రైవర్ యూనియన్ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. డ్రైవర్లతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్,మునిసిపల్ చైర్మన్ వేంకటేష్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్,పరిగి తహసీల్దార్ వెంకటేశ్వరి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,పరిగి ఆర్ టీ ఓ వీరేందర్ నాయక్,పరిగి ఆర్ టీ సి ,డి ఏం , కృష్ణమూర్తి ,జిల్లా పోలీస్ ప్రసిడెంట్ ఆశోక్, పరిగి సబ్ డివిజన్ ఎస్.ఐ లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వికారాబాద్ లో రోడ్డు ప్రమాదాలపై

# కార్యక్రమం. ఎస్ పి స్నేహ మెహ్రా.



సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 27/తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రూపొందించిన 'అరైవ్‌ఉఅలైవ్' (ూతీతీఱఙవ ూశ్రీఱఙవ) కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్యభారతి హాల్‌లో ప్రత్యేక కంటి వైద్య శిబిరం మరియు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన ఉన్నప్పటికీ, వాహనదారులు ప్రదర్శించే చిన్నపాటి నిర్లక్ష్యం అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగులుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్ల ప్రాణాలు మాత్రమే కాకుండా, రోడ్డుపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలు కూడా డ్రైవర్ల చేతుల్లోనే ఉంటాయని ఎస్పీ తెలిపారు. వాహనం నడిపే సమయంలో క్రమశిక్షణ పాటిస్తే మన ప్రాణాలతో పాటు ఎదుటివారిని కూడా సురక్షితంగా ఉంచగలమని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావడానికి క్షేత్రస్థాయిలో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, అదే సమయంలో నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా కంటి చూపు లోపాలు ఉన్న డ్రైవర్లకు రాత్రి వేళల్లో ప్రమాద ముప్పు ఎక్కువగా ఉంటుందని ఎస్పీ గారు సూచించారు. అందువల్ల డ్రైవర్లందరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఆటో, కార్, బస్సు, లారీ డ్రైవర్లు, విద్యార్థులు మరియు యువతతో కలిసి ఆమె రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ శిబిరంలో ప్రముఖ ఆసుపత్రుల సహకారంతో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. అలాగే, కార్యక్రమంలో పాల్గొన్న మీడియా మిత్రులకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘు కుమార్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్, సబ్ డివిజన్ ఎస్.ఐలు, డ్రైవర్ యూనియన్ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బషీరాబాద్‌లో హుబ్లీ ట్రైన్ నిలుపుదల సంతోషకరం - ఎమ్మెల్యే బి.యం.ఆర్.





**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 27/ తాండూర్.** బషీరాబాద్ మండలంలో నవాంద్గీ రైల్వే స్టేషన్ లో హుబ్లీ ట్రైన్ నిలుపుదల కార్యక్రమంలో భాగంగా స్థానిక పార్లమెంట్ సభ్యులు . కొండ విశ్వేశ్వర్ రెడ్డి కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. ఈ నిర్ణయం చాలా సంతోషకరమైన విషయమని,గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడి నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు మరియు స్థానిక ప్రజలందరి చిరకాల కోరిక హుబ్లీ ట్రైన్ బషీరాబాద్ లో నిలువాలని ఉండేదని నేటితో ఆ కోరిక నేరవేరింది... తెలంగాణలోనే మారుమూల ప్రాంతంగా, కర్ణాటక సరిహద్దుకు ఆనుకుని ఉన్న బషీరాబాద్ మండల ప్రజలకు ఈ నిర్ణయం ఎంతో పయోగకరంగా ఉంటుంది. ఇక్కడి ప్రజలు ఎక్కువగా తమ కష్టం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ముఖ్యంగా బషీరాబాద్ మరియు పరిసర గ్రామాల ప్రజలు రాష్ట్ర రాజధాని హైదరబాద్ వెళ్లేందుకు ఇబ్బందులు ఉండేవి,ఇప్పుడు హుబ్లీ ట్రైన్ నిలుపుదలతో ప్రయాణికులకు సౌకర్యం పెరగడంతో పాటు సమయం మరియు ఖర్చు కూడా ఆదా అవుతుంది. ఈ రైలు నిలిపివేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తెలుసుకెళ్ళీ ప్రత్యేకంగా ప్రయత్నాలు చేశాను. అలాగే ఈ విషయాన్ని కేంద్ర స్థాయిలో ముందుకు తీసుకెళ్లిన స్థానిక ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. హుబ్లీ ట్రైన్ నిలుపుదలతో బషీరాబాద్ ప్రాంతం అభివృద్ధి దిశగా మరో ముందడుగు వేసిందని చెప్పవచ్చు అదేవిధంగా ఇక్కడ ఉన్న స్థానిక ప్రజలకు ప్రయాణికులకు,రవాణా భారం తగ్గడంతో పాటు సమయం కూడా ఆదా అవుతుంది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వేంకటేష్ మహారాజ్, మర్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్,మాజీ జడ్పీటీసీ రాకేస్ మహారాజ్,సొసైటి మాజీ చైర్మన్ వెంకట్ రాం రెడ్డి,సొసైటి మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసద్,మాజీ మర్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, బాల్ రెడ్డి, పలు గ్రామల సర్పంచ్లు నాయకులు పాల్గొన్నారు.

## పూల సాగుతో లాభాల బాట

# నవాబుపేట్ రైతు వేదికలో ఎస్.సి. సబ్‌ప్లాన్ కింద రైతులకు శిక్షణ






**సమస్త ప్రక్షాళనం – వికారాబాద్ జిల్లా /నవాబుపేట్, ఫిబ్రవరి 27 :** ఎస్.సి. సబ్‌ప్లాన్ పథకంలో భాగంగా రాజేంద్రనగర్ ఫ్లోరికల్చర్ రీసెర్చ్ స్టేషన్ (ఎఫ్.ఆర్.ఎస్) శాస్త్రవేత్తలు శుక్రవారం నవాబుపేట్ రైతు వేదికలో పూల సాగుదారులకు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 30 మంది పూల సాగు చేసే రైతులకు సాగు మెలకువలు, చీడపీడల నివారణపై కీలక సూచనలు చేస్తూ లాభసాటి సాగుకు మార్గదర్శనం చేశారు. నవాబుపేట్‌లోని రైతు వేదికలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో శాస్త్రవేత్తల బృందం చామంతి, బంతి, గులాబీ, అల్లి పూల తోటలను స్వయంగా పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోషకాల లోపం, చీడపీడల నివారణ, సమర్థవంతమైన తోటల నిర్వహణ, అధిక దిగుబడి, మెరుగైన మార్కెటింగ్ వంటి అంశాలపై వివరణాత్మక సూచనలు చేశారు. ముఖ్యంగా, ఆకులు పసుపు రంగులోకి మారితే సూక్ష్మ పోషకాల లోపాన్ని నివారించేందుకు ఫీ4 ఫార్ములాను లీటర్ నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలని శాస్త్రవేత్తలు సిఫార్సు చేశారు. అలాగే, రసం పీల్చే పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 1.5 ఎమ్.ల్ ను లీటర్ నీటికి కలిపి వాడాలని తెలిపారు. తోటలను ఎల్లప్పుడూ కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, 13:0:45 ఎరువుల వినియోగం ద్వారా మొక్కలు సమాన పరిమాణంలో పెరిగి, నాణ్యమైన పూల ఉత్పత్తికి దోహదపడుతుందని వివరించారు. దిగుబడి మరియు మార్కెటింగ్ వ్యూహాలపై మాట్లాడుతూ, చల్లని వేళల్లో పూల మొగ్గలను కోయడం వల్ల పూలు ఎక్కువ కాలం తాజాగా ఉంటాయని, తద్వారా మార్కెట్‌లో అధిక ధర లభించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎఫ్.ఆర్.ఎస్ హెడ్ మరియు సైంటిస్ట్ డాక్టర్ జ్యోతి, ఫ్లోరికల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ సల్మా, క్రాప్ ఫిజియాలజీ శాస్త్రవేత్త డాక్టర్ గౌతమి పాల్గొన్నారు. వీరితో పాటు డి.హెచ్.ఎస్.ఓ సత్తార్, హార్టికల్చర్ ఆఫీసర్ అక్షితా రెడ్డి, హెచ్.ఈ.ఓ లక్ష్మయ్య, ఎ.ఎం.సి గీతాసింగ్ కూడా హాజరయ్యారు. సుమారు 40 నుండి 50 మంది ఎస్.సి. సామాజిక వర్గానికి చెందిన రైతులు మరియు మండలం లోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ శిక్షణ రైతులు పూల సాగులో ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించి, ఆర్థికంగా బలోపేతం కావడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని నిపుణులు అభిప్రాయపడ్డారు.

# తమిళనాడు రాజకీయాల్లో సంచలనం.. డీఎంకేలోకి పన్నీర్ సెల్వం..



తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పన్నీర్ సెల్వం డీఎంకే పార్టీలో చేరారు. సీఎం స్టాలిన్ సమక్షంలో చేరారు. ఆయన కుమారుడు కూడా డీఎంకేలో చేరారు. తమిళనాడు రాజకీయాల్లో ఇది పెద్ద సంచలనంగా మారింది. దీనికి రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరన్నది నిజం.. అయితే అక్కడ మాత్రం రాజకీయాలు అలా ఉండవు.. ఆ రెండు పార్టీలు బద్ద శత్రువులు అన్నది నిజం.. గతంలో ఆ పార్టీ నుంచి మరో పార్టీకి వలసలు అరుదు.. అలాంటిది బద్ద శత్రువు పార్టీలోకి మాజీ ముఖ్యమంత్రి వెళ్లడం అక్కడి రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.. అదేంటో ఎక్కడో చూద్దాం..

తమిళనాడు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన చేరిక అది. తమిళనాడులో దివంగత జయలలిత, కరుణానిధి బ్రతికి ఉన్నన్నాళ్లు బద్ద రాజకీయ శత్రువుల్లానే రాజకీయాలు చేశారు.. అంతటి శత్రుత్వం ఉన్న ప్రత్యర్థులను ఎక్కడా చూడలేదని చెప్పొచ్చు.. డీఎంకే అధికారంలో ఉన్నపుడు జయలలితను కరుణానిధి ముప్పతిప్పలు పెట్టారు.. జయలలితను అక్రమాస్తుల కేసులో సీఎంగా ఉన్నపుడే జైలుకి వెళ్లాల్సి వచ్చింది.. అప్పుడు తాత్కాలిక సీఎంగా నమ్మిన బంటుగా పేరున్న ఓ పన్నీర్ సెల్వంను జయలలిత సీఎం కుర్చీలో కూర్చోబెట్టింది.. అప్పట్లో జయలలిత అంటే పన్నీర్ సెల్వంకు ఎంత భక్తి ఉండేది. జయలలిత జైలులో ఉన్నన్నాళ్లు సీఎం కుర్చీలో కూడా కూర్చోలేదు పన్నీర్ సెల్వం. సీఎం కుర్చీలో జయలలిత ఫోటోను ఉంచి పాలన సాగించారు. అంతటి భక్తుడు ఇపుడు చేసిన పనిని చూసి అంతా ఇలా చేశారేంటి అని చర్చించుకుంటున్నారు. ఇవాళ డీఎంకే లో చేరిన మాజీ సీఎం పన్నీర్ సెల్వం అందరికీ షాక్ ఇచ్చారు. డీఎంకే కార్యాలయంలో సీఎం స్టాలిన్ సమక్షంలో పార్టీలో చేరారు. ఓపీఎస్, కుమారుడు మాజీ ఎంపి రవీంద్ర నాథ్, పన్నీర్ వర్గం కూడా పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఇటీవల డీఎంకేకి అనుకూలంగా మాట్లాడిన పన్నీర్ సెల్వం.. స్టాలిన్ పాలనపై ప్రశంసలు కురిపించారు..అయితే పార్టీలో చేరుతారని మాత్రం ఎవరూ ఊహించలేదు. తన కుమారుడు, తన వర్గం నేతలకు ప్రాధాన్యత కల్పించాలని పన్నీర్ సెల్వం కోరినట్టు తెలుస్తోంది.

అన్నాడీఎంకే నుంచి బహిష్కరణ

జయ మరణం తర్వాత సీఎం అయిన ఈపీఎస్ నాయకత్వాన్ని పన్నీర్ సెల్వం విభేదించారు. ప్రత్యేక వర్గాన్ని తయారు చేసిన పన్నీర్.. పార్టీలో ఇమడలేక పోయారు. కొడుకు రవీంద్ర నాథ్ భవిష్యత్ కోసం డీఎంకే పార్టీలో చేరినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 2019 ఎన్నికల్లో తేని నుంచి ఎంపీగా గెలుపొందన పన్నీర్ కొడుకు రవీంద్ర. కొడుకు రవీంద్ర, తనకు, తన వర్గం లో కొందరికి ప్రాధాన్యత ఇవ్వాలని పన్నీర్ సెల్వం స్టాలిన్ ను కోరారు. అమ్మ జయలలిత నమ్మిన బంటుగా పేరున్న పన్నీరా డీఎంకే లోకి వెళ్లడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అన్నాడీఎంకేని దెబ్బ కొట్టడం.. తన కొడుకు రాజకీయ భవిష్యత్తు.. ఒకే దెబ్బకు రెండు షాట్స్ గా ఓపీఎస్ వ్యూహంగా అర్థం చేసుకోవచ్చు అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

## 15 ఏళ్ల ఎదురుచూపులకు తెర

# గుల్లగూడెం-లింగంపల్లి రోడ్డుకు మహర్దశ!





సమస్త ప్రక్షాళనం – వికారాబాద్ జిల్లా / నవాబుపేట్, ఫిబ్రవరి 27 :నవాబుపేట్ మండలం గుల్లగూడెం గ్రామం నుంచి లింగంపల్లి వరకు గత 15 ఏళ్లుగా అస్తవ్యస్తంగా ఉన్న రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ఏళ్ల తరబడి గుంతలమయంగా మారి, ముళ్ళకంపలతో నిండిన ఈ రోడ్డును త్రిబుల్ ఆర్ (రవీందర్ రెడ్డి) గారి చొరవతో శుక్రవారం నాడు పూర్తిస్థాయిలో పునర్నిర్మించారు. గత 15 సంవత్సరాలుగా ఈ రోడ్డు మరమ్మతులకు నోచుకోకపోవడంతో గ్రామస్తులు నరకయాతన అనుభవించారు. ఈ మార్గంలో ప్రయాణించే క్రమంలో అనేక ప్రమాదాలు జరిగి కొందరు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వచ్చింది. అత్యవసర సమయాల్లో లింగంపల్లికి వెళ్లాలంటే వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి ఉండేది.

గ్రామస్తుల కష్టాలను గుర్తించిన మాజీ సర్పంచ్ నరసింహులు గారు ఈ విషయాన్ని రవీందర్ రెడ్డి (త్రిబుల్ ఆర్) గారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన త్రిబుల్ ఆర్ గారు, వెంటనే నిధులు కేటాయించి రోడ్డును పునర్నిర్మించి రాకపోకలకు వీలుగా తీర్చిదిద్దారు. రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్ శేఖర్ గారు మాట్లాడుతూ, దశాబ్ద కాలానికి పైగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించి, గ్రామస్తుల ప్రాణాలకు భరోసా కల్పించిన త్రిబుల్ ఆర్ గారికి ధన్యవాదాలు తెలిపారు. మాజీ సర్పంచ్ నరసింహులు గారి నిరంతర కృషిని కూడా ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. రోడ్డు బాగుపడటంతో గుల్లగూడెం, లింగంపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు, ప్రమాదాల భయం పోయిందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### వికారాబాద్ మున్సిపలో ఆఫీస్ లో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయం నిది చెక్కులు ఇచ్చిన వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య. వికారాబాద్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి.







సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 27/వికారాబాద్ పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో వికారాబాద్ పట్టణానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి -78, షాదిముబారక్ -31 మరియు సి ఏం ఆర్ ఎఫ్ 23 చెక్కులను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య చేతుల మీదుగా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి , తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు.పాల్గొన్నారు.

# జిల్లాలో మూడవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం






:జగిత్యాల జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు మూడవ రోజు ప్రశాంతంగా కొనసాగాయి. మొత్తం 30 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు.

జనరల్ కోర్సులకు సంబంధించి 6,750 మంది విద్యార్థులకు గాను 6,614 మంది హాజరై 136 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 1,142 మంది విద్యార్థులకు గాను 1,057 మంది హాజరై 85 మంది గైర్హాజరయ్యారు. మొత్తంగా 97.19 శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు.జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత రాయికల్‌లోని ప్రణతి జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి పరీక్షా ఏర్పాట్లు, నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ స్పెషల్ అబ్జర్వర్ కూడా జిల్లాలోని ఆరు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

జిల్లాలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని అధికారులు తెలిపారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనైనట్లయితే టెలి-మానస్ సహాయ కేంద్రం 14416 నంబర్‌కు ఫోన్ చేసి మానసిక వైద్యుల సహాయం పొందవచ్చని జిల్లా పరీక్షల కన్వీనర్ బి. నారాయణ తెలిపారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

:జగిత్యాల పట్టణంలోని మోతే రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 42 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.11 లక్షల 70 వేల విలువైన చెక్కులను ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందన్నారు. జగిత్యాల జిల్లా విద్య, వైద్య రంగాలకు కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. రూ.235 కోట్లతో 400 పడకల నూతన ఆసుపత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

జిల్లాలో 334 వైద్య పోస్టులు మంజూరు కాగా, ఇప్పటికే 170 మందికి పోస్టింగ్‌లు ఇవ్వబడి, 135 మంది విధుల్లో పనిచేస్తున్నారని వెల్లడించారు. ఒకప్పుడు కేవలం 15 మంది వైద్యులు మాత్రమే ఉన్న పరిస్థితి నుంచి ప్రస్తుతం వైద్య సేవలు విస్తరించాయని అన్నారు. అదేవిధంగా 365 పారామెడికల్ స్టాఫ్ పోస్టులు కూడా మంజూరు అయ్యాయని చెప్పారు.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపచేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో 14 పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి, మారుమూల ప్రాంతాల్లో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో అత్యధిక పల్లె దవాఖానాలు జగిత్యాలకు మంజూరు అయ్యాయని తెలిపారు. మెడికల్ కాలేజీ ద్వారా మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు కూడా అందుబాటులోకి వస్తాయని అన్నారు.





ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి, కట్ట రాజేందర్, బొలిశెట్టి గంగారెడ్డి, గోడిసెల గంగాధర్, మహేష్, చెరుకు జాన్, మల్లేశం, ప్రకాష్‌తో పాటు సర్పంచులు, ఉప సర్పంచులు, మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల లో డ్రైవర్లకు ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేసిన పోలీసులు








జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని "అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా కోరుట్లలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.రోడ్డు ప్రమాదాల నివారణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్ ఆలైవ్" ఎ కాంపెయిన్ ఫర్ సఫర్ రోడ్స్ ఇన్ తెలంగాణ" అనే ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగిందని, ఫస్ట్ ఫేజ్ ని వియవంతగా పూర్తి చేసుకొని రెండవ ఫేజ్ ని ఈ ఈ నెల 22 నుంచి 28 వరకు జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజల్లో అలవాటు చేయడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో బాగంగా ఈరోజు వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందిని అన్నారు.రోడ్డు ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నప్పటికీ, చూపు లోపం కూడా ఒక కారణమని అని ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు, దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ, బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని ఎస్పీ హెచ్చరించారు. అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు.ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి, చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేయడం జరిగిందని, అవసరమైతే తదుపరి చికిత్స కోసం సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేసే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు, కోరుట్ల సీ.ఐ సురేష్, మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్,ఎస్.ఐ చిరంజీవి, డాక్టర్ లు సంపత్ కుమార్ ,సుమన్, సమీర్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీవన్ రెడ్డి, కార్యదర్శి ,పోలీస్ సిబ్బంది, సుమారు 200 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# కోరుట్లలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

:జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని "అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా కోరుట్లలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.రోడ్డు ప్రమాదాల నివారణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్ ఆలైవ్" ఎ కాంపెయిన్ ఫర్ సఫర్ రోడ్స్ ఇన్ తెలంగాణ" అనే ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగిందని, ఫస్ట్ ఫేజ్ ని వియవంతగా పూర్తి చేసుకొని రెండవ ఫేజ్ ని ఈ ఈ నెల 22 నుంచి 28 వరకు జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజల్లో అలవాటు చేయడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో బాగంగా ఈరోజు వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందిని అన్నారు.రోడ్డు ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నప్పటికీ, చూపు లోపం కూడా ఒక కారణమని అని ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు, దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ, బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని ఎస్పీ హెచ్చరించారు. అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు.ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి, చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేయడం జరిగిందని, అవసరమైతే తదుపరి చికిత్స కోసం సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేసే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు, కోరుట్ల సీ.ఐ సురేష్, మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్,ఎస్.ఐ చిరంజీవి, డాక్టర్ లు సంపత్ కుమార్ ,సుమన్, సమీర్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీవన్ రెడ్డి, కార్యదర్శి ,పోలీస్ సిబ్బంది, సుమారు 200 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఘన సన్మానం





పెద్దపల్లి జిల్లా కనగర్తి గ్రామం నుండి 8వ వార్డు సభ్యులుగా పోటీచేసి ఘన విజయం సాధించి ఉప సర్పంచ్ గా పదవి భాద్యతలు చేపట్టిన గున్నాల రాములు గౌడ్ ను వారి నివాసంలో శాలువతో ఘనంగా సన్మానించారు.అనంతరం కాపులపల్లే గ్రామానికి చెందిన నల్లపు తిరుపతి వార్డు సభ్యులగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిగా శుక్రవారం రోజున వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సన్మానించిన 10టివి మరియు సిటిన్యూస్ రిపోర్టర్ బాలసాని చంద్రమౌళి గౌడ్, బొమ్మగాని రాజేశం గౌడ్,,సంతోష్ గౌడ్, బైరి సురేష్ గౌడ్ ఉన్నారు..

# ప్రభుత్వ టీచర్ల జీతాలు ఎక్కువ ఉన్నాయి తగ్గించండి - విద్యా కమిషన్ నివేదిక



ప్రభుత్వ టీచర్లు వారి జీతాలు, అలవెన్సులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారంగా ఉన్నాయని వాటిని తగ్గించండి అంటు రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరు మురళి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి నివేదిక సమర్పించారు.ప్రైవేట్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా తీసేయాలి అంటు రేవంత్ రెడ్డికి విద్యా కమిషన్ నివేదిక అందించారు.

ప్రభుత్వ టీచర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది జీతాలు మార్కెట్ ప్రమాణాల కంటే ఎక్కువగా ఉన్నాయని, వాటిని సమీక్షించి క్రమబద్ధీకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సుచించారు. వారికి పెరుగుతున్న జీతాలు, అలవెన్సులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారంగా మారాయని, దీంతో విద్యారంగం బలోపేతం చేయడం కష్టంగా మారుతుందని నివేదికలో పేర్కొన్నారు.టీచర్ల జీతాలు తగ్గించడం ద్వారా మిగిలిన నిధులతో స్కూళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించవచ్చని నివేదికలో పేర్కొన్న విద్యా కమిషన్ ప్రైవేట్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా తీయాలని రేవంత్ రెడ్డికి విద్యా కమిషన్ సిఫార్సు చేసింది.

# వెల్గొండలో శ్రీ సాయిబాబ దేవాలయం వార్షికోత్సవం



:బుగ్గారం మండలలోని వెల్గొండ గ్రామశీ లో శ్రీ సాయి బాబా దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా బుగ్గారం మండలం తాజా మాజీ జడ్పిటిసి బాధినేని రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధినేని రాజేందర్ గారు మాట్లాడుతు దేవుని ఆశీస్సులతో బుగ్గారం మండల ప్రజలని చల్లగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో మరింత అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు & మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీ పాఠశాలలో 'పీఎం పోషణ్' తనిఖీ
## ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్








జ :జగిత్యాల జిల్లాలో 'పీఎం పోషణ్' తనిఖీలలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జగిత్యాల పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనంలో కామన్ మెనూ ప్రకారం విద్యార్థులకు వండుతున్న ఆహారాన్ని పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలపై సమీక్ష నిర్వహించారు. స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు మరియు ఇతర సరుకులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూ, విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం చేపడుతున్న ప్రణాళికలపై స్పెషల్ ఆఫీసర్లు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక తరగతులు, రివిజన్ ప్లాన్, మోడల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు తెలుసుకుని, కమిటీ సమావేశాలను నియమితంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి తెలుసుకున్నారు. పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి చదువు, లక్ష్యాలు, ఆశయాలపై చర్చించి ప్రోత్సహించారు. చదువును ఇష్టంతో కొనసాగించి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులు, పాఠశాల, జిల్లా మరియు రాష్ట్రానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచిస్తూ, పీఎం పోషణ్ పథకం లక్ష్యాలకు అనుగుణంగా నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న ఆహారం మరియు వసతి సదుపాయాలపై నేరుగా అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, తహసీల్దార్ రామ్మోహన్, కేజీబీవీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సఖి సెంటర్ వద్ద ఘర్షణ అనిల్‌పై కత్తి దాడి జగిత్యాల లో దారుణం





:జగిత్యాల: జగిత్యాల పట్టణంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ లో శుక్రవారం సాయంత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తిపై కత్తితో దాడి జరిగిన సంఘటన కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే కరీంనగర్ జిల్లా చెర్లబూత్కూర్ గ్రామానికి చెందిన పి. సౌమ్య శ్రీ (23)కి జగిత్యాల జిల్లా మల్యాల మండలం లంబాడీపల్లి గ్రామానికి చెందిన ఎ. అనిల్ (29)తో పరిచయం ఉన్నట్లు సమాచారం. అనిల్ ఇప్పటికే వివాహితుడు కాగా, ఆయనకు ఒక కుమార్తె ఉన్నట్లు తెలిసింది. ఈ వ్యవహారానికి సంబంధించి మల్యాల పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసు మేరకు, సౌమ్య శ్రీకి ఆశ్రయం, కౌన్సెలింగ్ తదితర సేవలు అందించేందుకు ఈ నెల 24న సఖి వన్ స్టాప్ సెంటర్‌లో చేర్చారు. శుక్రవారం సాయంత్రం సుమారు 5.50 గంటల సమయంలో ఇరు పక్షాల కుటుంబ సభ్యులు సెంటర్ వద్దకు చేరుకుని వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో ఉద్రిక్తత పెరిగి అనిల్‌పై కత్తితో దాడి జరిగింది. సెంటర్ సిబ్బంది ఇచ్చిన సమాచారం ప్రకారం అనిల్ ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. ప్రస్తుతం సౌమ్య శ్రీ సఖి వన్ స్టాప్ సెంటర్‌లో సురక్షితంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# నేటి నుండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో 14-15 ఏళ్ల బాలికలకు ఉచిత హెచ్ పి వి టీకా ప్రారంభం

### నేటి నుండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో 14ఉ15 ఏళ్ల బాలికలకు ఉచిత హెచ్ పి వి టీకా ప్రారంభం




భారతదేశ భవిష్యత్తును నిర్మించే మన ఆడబిడ్డల ఆరోగ్య రక్షణకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మహిళల్లో అధికంగా కనిపించే సర్వికల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) ముప్పు నుంచి బాలికలను కాపాడేందుకు ఉచిత హ్పా (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. ఈ నెల 28వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో 14 నుంచి 15 ఏళ్ల లోపు బాలికలకు ఈ టీకాను ఉచితంగా అందించనున్నారు. వైద్య నిపుణుల ప్రకారం, హ్పా వైరస్ వల్ల సర్వికల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. చిన్న వయస్సులోనే ఈ టీకా వేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు. ప్రతి తల్లిదండ్రులు తమ ఇంట్లో ఉన్న 14ఉ15 ఏళ్ల బాలికలను సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి ఈ ఉచిత టీకాను తప్పనిసరిగా వేయించాలి. ఆరోగ్యవంతమైన బాలికలు, ఆరోగ్యవంతమైన భారతదేశానికి పునాది. సర్వికల్ క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణానికి అందరం కలసి ముందుకు రావాలి.

## జగిత్యాల క్లబ్ పక్షాన మున్సిపల్ పాలకవర్గం



:నూతనంగా ఎన్నికైన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిశీడ్ల వాణి శ్రీనివాస్ , అరవ లక్ష్మి ఏ సి ఎస్ రాజు, దాయల చంద్రకళ- శంకర్, అల్లల సరిత-రమేష్ రావు, సుంకేటి మమత - రామకృష్ణ, కృథసు నవీన్, చీటీ లక్ష్మి నారాయణ , ములస్తపు మహేష్ లావణ్య , సర్పంచ్ పడల పూర్ణిమ తిరుపతి సభ్యులందరినీ జగిత్యాల క్లబ్ కార్యదర్శి ముస్కు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

క్లబ్ సంక్షేమం, అభివృద్ధికి పాటుపడాలని సభ్యులు సూచించారు.. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ ముస్కు గోపాల్ రెడ్డి, జాయింట్ కార్యదర్శి హేమెండర్ రెడ్డి, కోశాధికారి రమణ, స్పోర్ట్స్ సెక్రెటరీ అమిత్ సీనియర్ క్లబ్ సభ్యులు~ాజూ రాజు, గట్టు సతీష్ , రాచకొండ రామన్న, వంగపల్లి వేణుమాధవ్ రావు,మూస్కు నారాయణ రెడ్డి, చీటీ రామకృష్ణ, సంజీవ్ రావు, నా+ రమేష్ ,కృడసు నాగయ్య, పులి రాము, హరి భగవాన్, లైషెట్టి వెంకన్న, తక్కల్లపెల్లి నారాయణ రెడ్డి , తిరుపురం సై కృష్ణ తదితరులు సీనియర్ సభ్యులు పాల్గొన్నారు...

## రాష్ట్ర స్థాయి సీఎం కప్ కిక్ బాక్సింగ్‌లో జగిత్యాల క్రీడాకారుల ప్రతిభ -ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అభినందన



జగిత్యాల: సెకండ్ ఎడిషన్ సీఎం కప్ రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్ కిక్ బాక్సింగ్ విభాగంలో జగిత్యాల క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో ఏ హర్షిత్ గోల్డ్ మెడల్, పి కృష్ణ గోల్డ్ మెడల్, ఆర్ అక్షయ్ సిల్వర్ మెడల్, ఎం సాయి సృజన్ బ్రాంజ్ మెడల్, బి కనిష్క్ బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ రవికుమార్, సమీండ్ల శ్రీనివాస్, గన్నె రాజిరెడ్డి, జగిత్యాల జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోర సుమన్ కుమార్, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి సంతోష్, కోచ్ గణేష్, ఆకుల మల్లేశం, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మోహన్, తిరుమలయ్య, శేఖర్, మోహన్ రెడ్డి, కూతురు రాజేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి ఉత్సవ రథాన్ని బహుకరించిన కౌన్సిలర్ దంపతులు



:కోరుట్ల పట్టణంలోని శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో శుక్రవారం భక్తి పరవశ వాతావరణంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలాల సాయిచంద్ రాధ 25వ వార్డు కౌన్సిలర్ దేవాలయానికి రూ. 1.30 లక్షల వ్యయంతో నిర్మించిన ఉత్సవ రథాన్ని వితరణ చేశారు. ఉత్సవ రథాన్ని పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్, దేవాలయ కమిటీ చైర్మన్ జిల్లా ధనంజయ్ ప్రారంభించారు. వేద మంత్రోచ్చారణల మధ్య రథాన్ని దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలాల సాయిచంద్ మాట్లాడుతూ, "నెల రోజుల క్రితం ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు ఉత్సవ రథాన్ని సమర్పించడం నాకు ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు. శివయ్యకు అమ్మవారికి ఈ విధంగా సేవ చేసే అదృష్టం దొరకడం అదృష్టంగా భావిస్తున్నా అని తెలిపారు. దేవాలయ ఉత్సవాల్లో ఈ రథం కీలక పాత్ర పోషించనుందని, భక్తుల ఆధ్యాత్మిక భావనను మరింత బలపరుస్తుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బండ్ల రవి కుమార్, ఆడెపు నరేష్, జక్కుల ప్రవీణ్, కట్కం వినయ్, అందె రాజ్ కుమార్, రుద్ర విఘ్నేష్, రాడం మహేందర్, గజేంగి మనీష్, బండి సురేష్, అందె రాజేంద్రప్రసాద్ తదితరులు, పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నుండి బిజేపి లో చేరిన ప్రముఖ వైద్యులు డా. వై అనూప్ రావు
### -కోరుట్ల నియోజకవర్గ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించాలనే చేరిక





:కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ వైద్యులు డా. వై. అనూప్ రావు బీఆర్ఎస్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో శుక్రవారం అధికారికంగా చేరారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పార్టీ కండువా కప్పి ఆయనకు క్రియాశీల సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు సమక్షంలో చేరిక జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి, రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు కోరుట్లలోని అనూప్ రావు ఆసుపత్రి నుంచి హైదరాబాద్‌కు తరలివెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు చెందిన నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. అనూప్ రావు మాట్లాడుతూ దేశాభివృద్ధి, ప్రజాసేవే తన లక్ష్యమని పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీతో కలిసి పని చేస్తానని తెలిపారు. ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాన్ని కల్పించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకపై ప్రత్యక్ష రాజకీయాల్లో క్రియాశీలకంగా పాల్గొంటానని తెలిపారు..

## జగిత్యాలలో హౌసింగ్ డీఈగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ
### ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా మొక్క బహుకరణ




:జగిత్యాల హౌసింగ్ డీఈగా నూతనంగా నియామకం అయిన సత్యనారాయణ ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ఎమ్మెల్యేకు మొక్కను బహుకరించారు. జగిత్యాల నియోజకవర్గంలో హౌసింగ్ శాఖ అభివృద్ధి పనులను సమర్థంగా నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని సత్యనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హౌసింగ్ శాఖకు సంబంధించిన పనులను పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ ప్రసాద్, ఏఈ భార్గవ్ పాల్గొన్నారు

## వెల్గొండలో శ్రీ సాయిబాబ దేవాలయం వార్షికోత్సవం



:బుగ్గారం మండలలోని వెల్గొండ గ్రామశీ లో శ్రీ సాయి బాబా దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిధిగా బుగ్గారం మండలం తాజా మాజీ జడ్పిటిసి బాధినేని రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధినేని రాజేందర్ గారు మాట్లాడుతు దేవుని ఆశీస్సులతో బుగ్గారం మండల ప్రజలని చల్లగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో మరింత అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు & మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# విజయవాడ కనకదుర్గమ్మ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెజవాడ కనకదుర్గమ్మ కొలువైన (ఇంద్రకీలాద్రి) శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం. అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకి.. అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. ఇక్కడ శ్రీచక్ర అధిష్ఠాన దేవత దుర్గమ్మగా వెలసింది! కోరినవారికి వరాలిచ్చే కొంగు బంగారంగా 'బెజవాడ కనకదుర్గ'గా వాసికెక్కింది. ఈ దుర్గ గుడి క్షేత్ర పాలకుడు.. ఆంజనేయస్వామి. అందుకే ఇక్కడికొచ్చే భక్తులు ముందుగా హనుమను దర్శించుకొని.. ఆపై అమ్మవారిని.. మల్లేశ్వరస్వామివారిని దర్శించుకుని.. ఆశీస్సులు పొందుతుంటారు.

**ఇంద్రకీలాద్రి స్థలపురాణం**

త్రైలోక్యమాత.. దుర్గాదేవి లోకకంటకుడైన మహిషాసురుడిని సంహరించిన అనంతరం.. ఇంద్రాది దేవతల కోరికపై పరమ పవిత్రమైన ఇంద్రకీలాద్రి మీద మహామహిమాన్వితమైన మహిషాసుర మర్దిని రూపంలోనే స్వయంభువుగా వెలిసింది. ఇక్కడే 12వ శతాబ్దంలో విష్ణువర్ధన మహారాజు అమ్మవారిని కొలిచినట్లు శాసనాలు చెబుతున్నాయి. విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీక ృష్ణ దేవరాయలు అమ్మవారిని దర్శించుకున్నట్లు చరిత్రలో ఉంది. ఉగ్ర స్వరూపిణిగా ఉన్న అమ్మవారిని శంకరాచార్యులు దర్శించుకుని శ్రీచక్రం వేసి శాంతి స్వరూపిణిగా మార్చారని స్థలపురాణంలో ఉంది.పరిసరాల్లోని ఉపాలయాలు: ఇంద్రకీలాద్రిపై అమ్మవారి ఆలయంతో పాటు మల్లేశ్వరాలయం, క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వరాలయం, నటరాజస్వామి ఆలయం ఉన్నాయి. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఈ ఆలయాలను సందర్శించి భక్తితో పూజలు చేస్తారు.

**దర్శన సమయాలు**

వేకువజామున 4 గంటల నుంచి 9 గంటల వరకు అమ్మవారిని దర్శనం చేసుకోవచ్చు. మధ్యాహ్నం భోగం సమయంలో కాసేపు దర్శనాన్ని నిలిపివేస్తారు.

ఆలయంలో చేసే ప్రధాన పూజలు: ఇంద్రకీలాద్రిపై ఖడ్గమాల, లక్ష కుంకుమార్చన, స్వర్ణపుష్పాలతో అర్చన, శ్రీ చక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం ప్రధానపూజలు.

ఖడ్గమాల పూజ తెల్లవారుజామున 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ సేవలో పాల్గొనే భక్తులు రూ. 516 చెల్లించి వేకువజామున 4 గంటలకు ఆలయానికి చేరుకోవాలి. రెండుగంటల పాటు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ పూజ జరుగుతుంది. ఒక టిక్కెట్టుపై దంపతులను అనుమతిస్తారు.

మిగతా పూజలకూ రుసుం.. రూ. 516 మాత్రమే. ఈ పూజలు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు జరుగుతాయి. ఒక టిక్కెట్టుపై దంపతులు పాల్గొనవచ్చు. ఈ పూజల కోసం ఉదయం 8 గంటలకే ఆలయానికి చేరుకోవాలి. ప్రధానమైన పూజల్లో స్వర్ణపుష్ప పూజ ఒకటి. ప్రతి గురువారం సాయంత్రం 5.15 గంటల నుంచి 6.30 గంటల వరకు అమ్మవారి అంతరాలయంలో 108 స్వర్ణపుష్పాలతో జరిగే ఈ పూజలో భక్తులు రూ. 2,500 చెల్లించి పాల్గొనవచ్చు. కేవలం ఏడు టిక్కెట్లు మాత్రమే ఇస్తారు.

రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 6.30 గంటల వరకు హారతుల సమయం. ఈ సమయంలో అమ్మవారి హారతులు తిలకించేందుకు రూ. 200 టిక్కెట్టు తీసుకుంటే.. ఒక టిక్కెట్టుపై ఇద్దరు చొప్పున అనుమతిస్తారు. స్థలాభావం కారణంగా కేవలం 20 టిక్కెట్లు మాత్రమే రోజూ సాయంత్రం 4 గంటల నుంచి దేవస్థానం అధికారులు కౌంటరులో విక్రయిస్తారు. దసరా ఉత్సవాలు, భవానీదీక్షలు, బ్రహ్మోత్సవాల సమయంలో కాకుండా ఈ పూజలు నిర్వహించుకోవచ్చు. పూజలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి శేషవస్త్రం, రవిక, లడ్డూప్రసాదం అందజేస్తారు.

దేవస్థానంలో నిర్వహించే పూజలు: ఇంద్రకీలాద్రిపై దేవస్థానంలో పరిమిత దినాల్లో నిర్వహించే ప్రత్యేక పూజల్లో భక్తులు ఉచితంగా పాల్గొనవచ్చు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు దర్బారు సేవ, ఆదివారం సాయంత్రం 7 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక సేవలు జరుగుతాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు క ృష్ణానదీ తీరాన దుర్గాఘాట్‌లో క ృష్ణమ్మకు పంచహారతులు ఇస్తారు. ఈ హారతులను భక్తులంతా తిలకించవచ్చు. దసరా రోజుల్లో భవానీలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తారు.

అన్నప్రసాద వితరణ: 1991 నుంచి ఇంద్రకీలాద్రిని దర్శించుకునే భక్తులకు శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తోన్నారు. భక్తులు అందించిన విరాళాలను బ్యాంకుల్లో డిపాజిట్ చేసి వాటిపై వచ్చే ఆదాయంతో రోజూ 5 వేల మందికి ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అన్నప్రసాద వితరణ చేస్తున్నారు.

రవాణా సౌకర్యాలు: విజయవాడ.. రైలు.. రోడ్డు.. విమాన మార్గాల్లో అనుసంధానమై వుంది. కోల్‌కతా– చెన్నై జాతీయరహదారిపై ఉన్న నేపథ్యంలో విజయవాడకు దేశం నలుమూలల నుంచి రోడ్డుమార్గంలో చేరడం చాలా సులభం. ఆపై ఇక్కడి పండిట్ నెహ్రూ సెంట్రల్ బస్‌స్టేషన్ నుంచి ఇంద్రకీలాద్రిపైకి ప్రతి 10 నిమిషాలకో సిటీ/ మెట్రో బస్సు చొప్పున ఉన్నాయి. అలాగే ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయి. సొంత వాహనాల ద్వారా అమ్మవారి సన్నిధికి చేరుకోవచ్చు. అలాగే విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ మెట్రో బస్సులతో పాటు ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు విస్త ృతంగా లభిస్తాయి. గన్నవరం విమానాశ్రయం ద్వారా కూడా సుదూర ప్రాంతాల వారు సులభంగా విజయవాడ–ఇంద్రకీలాద్రిని చేరవచ్చు.వసతి సౌకర్యం: ఇంద్రకీలాద్రిపై మేడపాటి గెస్ట్‌హౌస్.. ఇంద్రకీలాద్రి గెస్ట్‌హౌస్‌ల్లో కలిపి మొత్తం (ఏసీ.. నాన్ ఏసీ) 55 గదులు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. వీటిని రోజుకు కనిష్ఠంగా రూ. 500 నుంచి గరిష్ఠంగా రూ. 1200 చొప్పున రుసుంతో కేటాయిస్తారు. ఇవి కాకుండా విజయవాడ నగరంలో పలు ప్రభుత్వ.. ప్రైవేటు వసతిగ ృహాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో వసతి గురించి భక్తులు ఇబ్బంది పడాల్సిన పనిలేదు. మరిన్ని వివరాలకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం వెబ్‌సైట్‌ను చూడవచ్చు.

# అదిగదిగో శ్రీశైలము



శ్రీశైల క్షేత్రం... శైవక్షేత్రాల్లో తలమానికమైనది. ఆది, మధ్యాంత రహిత పరబ్రహ్మకు పవిత్ర చిహ్నంగా లింగాన్ని పూజించడం సనాతన ధర్మంలోకనిపిస్తుంది. శివుణ్ణి నిగమాగమ పద్ధతుల్లో ఆరాధించే సంప్రదాయంలో లింగార్చనకు విశిష్ట స్థానం ఉంది. అనాది నుంచి రుషులూ, మునులూ శివలింగాన్ని జ్యోతి స్వరూపంగా భావిస్తారు.

**భ్రమరాంబ వెలసిన క్షేత్రం**

మనదేశంలో పన్నెండు జ్యోతిర్లింగ క్షేత్రాలు ఉన్నాయి. 'సౌరాష్ట్రే సోమనాథంచ..' అని ఆరంభమయ్యే శ్లోకంలో 'శ్రీశైలే మల్లికార్జునం' అంటూ భ్రమరాంబికా సతీ హ ృదయేశ్వరుడి ప్రస్తుతి కనిపిస్తుంది. దేవీ నవరాత్రుల్లో ఆదిపరాశక్తికి నవమరూపంగా భ్రమరాంబను ఆరాధించడం శాక్తేయులకు పరమ పవిత్రం. అరుణుడనే రాక్షసుడు గాయత్రిని విస్మరించిన ఫలితంగా భ్రమర రథాంక ృతులతో ఆదిశక్తి అతణ్ణి సంహరించిన గాథ ప్రాచుర్యంలో ఉంది. ఆదిశక్తి కొలువుదీరిన పద్దెనిమిది శక్తి పీఠాల్లో భ్రమరాంబ వెలసిన శ్రీశైలానికి ప్రత్యేక స్థానం ఉంది.

**సకల వేదాలకూ మూలాధారం**

జ్యోతిర్లింగ, శక్తి పీఠాలు ఒకే గిరిశ ృంగం మీద వెలసిన పుణ్యక్షేత్రమైన శ్రీశైలం సకల లోకారాధ్యంగా భాసిల్లుతోంది. ఇది వేదాలకు ప్రాణాధారమని ధార్మికులు భావిస్తారు. చతుర్వేదాల్లోనూ యజుర్వేదానిది హ ృదయస్థానమనీ, అందులోని రుద్ర నమక మంత్రాలు ఆ వేదానికే హ ృదయం లాంటివనీ, అందులోని 'నమశ్శివాయ' పంచాక్షరి ఆ నమకానికే హ ృదయమనీ, దానికి ఆత్మలా శోభిల్లే శివనామం సకల వేదాలకూ మూలాధారమనీ వేదవిదులు ప్రవచించారు. అలాంటి శక్తిమంతమైన నామాన్ని అడుగడుగునా స్మరిస్తూ, భక్తులు చేసే శ్రీశైల యాత్ర, వేద దర్శనంతో సమానమని శాస్త్రాలు చెబుతున్నాయి.

**మల్లన్న సన్నిధికి చేరే మార్గం**

లక్షా 47 వేల 456 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో – ఎనిమిది శ ృంగాలతో అలరారే శ్రీశైలంలో– నలభై నాలుగు నదులు, అరవై కోట్ల తీర్థరాజాలు, పరాశర, భరద్వాజాది మహర్షుల తపోవన సీమలు, చంద్ర కుండ, సూర్యకుండాది పుష్కరిణులు, స్పర్శవేదులైన లతలు, వ ృక్షసంతతులు, అనేక లింగాలు, అద్భుత ఔషధాలు ఉన్నాయని ప్రతీతి. గిరుల బారులను దాటి శ్రీశైల మల్లన్న సన్నిధికి చేర్చే దారి అత్యంత ఆహ్లాదకరం. పౌరాణిక ప్రశస్తికి గుర్తుగా సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు సభక్తికంగా సంస్థాపించిన సద్యోజాతి లింగం, పంచపాడవ లింగాలు పూజలందుకుంటున్నాయి. మరే క్షేత్రానికీ లేని ప్రత్యేకత శ్రీశైల క్షేత్రానికి ఉంది. పూజారంభంలో సంకల్పంలో శ్రీశైల క్షేత్రానికి ఏ దిశలో కూర్చొని తాము భగవదారాధనచేస్తున్నదీ విధిగా పేర్కొనడం ఈ క్షేత్ర ప్రామాణికతకు నిదర్శనం. బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభివందనం చేస్తూ తన చరణ కింకిణుల సవ్వడితో వేదఘోషను స్ఫురింపజేసే క ృష్ణవేణి పాతాళగంగ పేరుతో ఉత్తరవాహినిగా ప్రవహిస్తోందిక్కడ.శ్రీశైలం ఎప్పుడు వెలసిందీ స్పష్టంగా తెలియజేసే ఆధారాల్లేవంటారు. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసాల్లోనూ శ్రీశైల వైభవం స్తుతుల్ని అందుకొంది. సంస్క ృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథాల్లో ఈ క్షేత్ర వర్ణనలున్నాయి. ఆయా భాషల కవులు శ్రీగిరిని కీర్తిస్తూ వ్యోమకేశ, హైమవతుల సంధ్యా సుందర న ృత్యాన్ని సమనోజ్ఞంగా అభివర్ణించారు. అరవై నాలుగు అధ్యాయాలున్న స్కాందపురాణంలోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది.ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆదిశంకరులు కొంతకాలం ఇక్కడ తపస్సు చేసి, 'శివానంద లహరి'ని రచించి, మల్లికార్జునుడికి పూజాసుమాలు అర్పించారు. భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు.దత్తావతార పరంపరలో భక్తుల పూజలందుకొనే న ృసింహ సరస్వతీ స్వామి శ్రీశైల మహత్యాన్ని వివరిస్తూ తన పాదుకల్ని పట్టుకొన్న తంతుడు అనే భక్తుడికి ఈ క్షేత్ర దర్శన భాగ్యాన్ని కలిగించినట్లు 'గురు చరిత్ర' చెబుతోంది. ఆ స్వామీజీ తన అవతారాన్ని సైతం ఇక్కడి పాతాళగంగలో పరిసమాప్తి గావించి, కదలీవనంలో గుప్తరూపంలో ఉన్నట్లు దత్తభక్తులు విశ్వసిస్తారు.క ృతయుగంలో హిరణ్యకశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడనీ, త్రేతా యుగంలో రామ చంద్రుడు రావణుణ్ణి వధించిన తరవాత బ్రహ్మహత్యా దోషాన్ని పోగొట్టుకోవడానికి సతీసమేతంగా ఈ క్షేత్రాన్ని దర్శించి, సహస్రలింగాల్ని ప్రతిష్ఠించి, అర్చించాడనీ ప్రతీతి.

# సువర్ణ శోభితం... సత్యదేవుని ఆలయం

**కోరిన కోర్కెలు తీర్చే భక్త వరదుడు అన్నవరం- శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి. 'అన్న'వరాలు ఇచ్చే స్వామిగా, భక్తుల కొంగు బంగారంగా తూర్పుగోదావరి జిల్లా అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానం ప్రసిద్ధికెక్కింది. సత్యనారాయణస్వామికి కుడిపక్కన ఈశ్వరుడు, ఎడమ పక్కన అనంతలక్ష్మి అమ్మవారు దర్శనమిస్తారు. ఇక్కడ స్వామివారిని రెండు అంతస్తుల్లో దర్శించుకోవాల్సి ఉంటుంది. మొదటి అంతస్తులో స్వామివారి మూలస్తంభం. పాదాలు దర్శించుకొని.. మెట్లపైగా పైఅంతస్తుకు వెళితే శ్రీసత్యనారాయణస్వామి మహేశ్వరుడు.. అనంతలక్ష్మి అమ్మవారు ఒకే పీఠంపై కనువిందు చేస్తారు. ఇలా ఒకే పీఠంపై శివ-కేశవులు, అమ్మవారు కనిపించే ఆలయం మరెక్కడా లేదు!**



ఇక్కడ రోజూ సుప్రభాత సేవ మొదలు పలు ప్రత్యేక కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ప్రధానంగా వివాహాది శుభకార్యాలకు ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. కొత్తగా పెళ్లైన దంపతులు తప్పనిసరిగా సత్యదేవ వ్రతం చేయడం తెలుగు ప్రజల సంప్రదాయ. ఈ వ్రత విశిష్టతను పురాణాల్లో సైతం వివరించారు. ఆ మేరకు ఇక్కడ రోజూ సత్యదేవ వ్రతాలు, తిరుమల తరహాలో.. నిత్య కల్యాణాలు జరుగుతుంటాయి.

**క్షేత్ర చరిత్ర/ స్థల పురాణం**

తూర్పు గోదావరి జిల్లా తుని పట్టణానికి సుమారు 15 కి.మీ.ల దూరంలోని రత్నగిరి పర్వతంపై 1891–ఖర నామ సంవత్సరంలో శ్రావణ శుద్ధ విదియ రోజున ఒక అంకుడు చెట్టు కింద తాను వెలుస్తానని సమీపంలోని గోర్స దివాణం జమీందార్ రాజా ఇనుగంటి వెంకట రామరాయలకు శ్రీసత్యనారాయణస్వామి స్వయంగా కలలో కనిపించి చెప్పారని ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆ రాజా తమ గ్రామపెద్దలకు వివరించగా.. అంతా కలిసి స్వామి విగ్రహాల కోసం వెతికారు. కలలో చెప్పినట్లుగా అంకుడు చెట్టు వద్ద శ్రీసత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవార్ల విగ్రహాలు దొరికాయి. తాత్కాలికంగా అక్కడ పందిరి వేసి విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఆ తర్వాత ప్రధానాలయం నిర్మించారు. మరోసారి జీర్ణోద్ధరణ చేసి ఇప్పుడున్న ఆలయాన్ని, రాజగోపురాన్ని నిర్మించారు.

**దర్శన వేళలు**

ఉదయం 6గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సర్వదర్శనాలు ఉంటాయి. ఈ సమయంలో భక్తులు స్వామిని దర్శించుకోవచ్చు. ఇక్కడ స్వామివారి దర్శనం అందరికీ ఉచితమే. దర్శన సమయంలో విరామం: రోజూ స్వామివారికి మహానివేదన కోసం... మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 30 నిమిషాల పాటు దర్శనాలు ఆపేస్తారు. నివేదన అనంతరం మళ్లీ కొనసాగిస్తారు.

**ప్రత్యేక పూజలు, టికెట్ల వివరాలు**

ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తారు.

సాధారణ వ్రతమైతే రూ. 150, ప్రత్యేక వ్రతమైతే రూ.300, ధ్వజస్తంభం వద్ద చేసేందుకు రూ. 700, విశిష్ట వ్రతమైతే.. రూ. 1500 చొప్పున రుసుం చెల్లించాలి

వ్రతం చేయించుకునే భక్తులు కొబ్బరికాయలు, అరటిపళ్లు తీసుకొస్తే సరిపోతుంది. మిగతా పూజా సామగ్రి ప్రసాదం, స్వామివారి రూపు, పసుపు, కుంకుమ, తమలపాకులు తదితర పూజా సామగ్రిని దేవస్థానమే సమకూర్చుతుంది. వ్రతకర్తలైన భార్యాభర్తలతో పాటు వారి పిల్లల్ని అనుమతిస్తారు.

విశేషాంశాలు.. పరిసరాల్లోని ఉపాలయాలు: కొండదిగువున ఘాట్‌రోడ్డు ప్రారంభంలో గ్రామ దేవత శ్రీ నేరేళ్లమ్మ తల్లి ఆలయం, తొలిమెట్టు వద్ద శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం, కొండపైకి వచ్చే మెట్ల మార్గం మధ్యలో వనదుర్గ అమ్మవారి ఆలయం, రత్నగిరి కొండపై క్షేత్రపాలకుడు శ్రీ సీతారామచంద్రమూర్తి ఆలయం ఉన్నాయి. అన్నింటిలో దర్శనం ఉచితం. అలాగే ఇక్కడున్న పంపా జలాశయంలో నౌకా విహారం... ఫలభా యంత్ర(సన్ డయల్) సందర్శన పర్యాటకుల్ని విశేషంగా ఆకట్టుకుంటాయి. అన్నవరం సత్యదేవుని ప్రసాదానికి విశేష ప్రాధాన్యం ఉంది. దూరప్రాంత భక్తులు ప్రత్యేకంగా ఈ ప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో తమ బంధువులు... సన్నిహితుల కోసమని తీసుకెళ్తుంటారు.అన్నవరం శ్రీ సత్యదేవునికి నిర్వహించే నిత్యపూజల సమయాలు:లి రోజూ తెల్లవారుజామున 4 గంటలకు సుప్రభాత సేవ

మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన

సాయంత్రం గంటలకు ధూపసేవ

రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకూ దర్బారు సేవ

రాత్రి 8.30 గంటల నుంచి 9 గంటల వరకూ ఏకాంత సేవ

పూజల్లో పాల్గొనేందుకు రుసుముల వివరాలు:లి పౌర్ణమికి నిర్వహించే ప్రత్యంగిర హోమంలో పాల్గొనేందుకు రూ.558

ు, అమ్మవార్ల దర్శనానంతరం ఘనాపాఠీల ఆశీర్వచనానికి రూ. 558

పవళింపుసేవలో పాల్గొనేందుకు.. రూ. 50

స్వామివారి శాశ్వత కల్యాణం(పదేళ్లు మాత్రమే) ఏటా భక్తులు కోరిన ోజున నిర్వహించేందుకు రూ. 10వేలు

లి శ్రీ స్వామివారి వ్రతం(పదేళ్లు) ఏటా భక్తులు కోరిన రోజున నిర్వహించేందుకు రూ. 7 వేలు

స్వామివారి శాశ్వత నిత్యపూజ(పదేళ్లకు) ఏటా భక్తులు కోరిన రోజున నిర్వహించేందుకు రూ. 500

ఆలయ మూర్తులకు నిర్వహించే ఇతర సేవలు:రోజూ ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకూ శ్రీ స్వామివారికి నిత్యకల్యాణం జరుగుతుంది. ఇందులో పాల్గొనదల్చిన భక్తులు రూ. 1,000 రుసుం చెల్లించాలి. ఆ మేరకు దేవస్థానమే పూజాసామగ్రి సమకూరుస్తుంది. అనంతరం కల్యాణంలో పాల్గొన్న భక్తులందరికీ స్వామివారి కండువా, జాకెట్టు ముక్క ప్రసాదం, బంగీ ప్రసాదం అందజేస్తారు.

శ్రీ స్వామివారి మూలవరులకు అభిషేకం(ప్రతి నెలా ముఖ నక్షత్రం రోజున)రూ. 3,000 టిక్కెట్‌పై అనుమతిస్తారు.

రత్నగిరిపై సప్త గోపూజ నిత్యం జరుగుతుంది. రూ. 116 రుసుం చెల్లించాలి.

శ్రీ సత్యనారాయణస్వామివారి మూలవరులకు స్వర్ణపుష్పార్చన. 108 బంగారు పుష్పాలతో పూజచేసి ప్రసాదం అందిస్తారు. దీనికి రూ. 3 వేలు రుసుముగా చెల్లించాలి.

ఉపాలయాల్లో నిర్వహించే పూజలు: ప్రతి శుక్రవారం రత్నగిరిపై ఉన్న వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీహోమం జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు భక్తులు ఒక్కొక్కరికి రూ. 558 చెల్లించాలి.

ప్రత్యేక రోజుల్లో విశిష్ట పూజలు: చైత్రశుద్ధ పాడ్యమి పంచాంగ శ్రవణం, చైత్రశుద్ధ అష్టమి నుంచి బహుళ పాడ్యమి వరకూ శ్రీరామనవమి కల్యాణ ఉత్సవాలు జరుగుతాయి.

## లిక్కర్ కేసు చిన్న కథకాదు..

# మునిగిందెందరు..? ముంచిందెవరు ?




, కవిత సహా 23 మందిని ఢిల్లీ కోర్టు నిర్దోషులుగా విడుదల చేసింది. దర్యాప్తులో ఆధారాలు లేకపోవడం, లోపాలు ఉండటంతో సీబీఐపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే, ఆధారాలు ధ్వంసం చేయబడ్డాయని బీజేపీ ఆరోపిస్తూ ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని ప్రకటించింది. ఈ కేసు ఇప్పటికీ అనేక ప్రశ్నలకు సమాధానం దొరకని రహస్యంగానే మిగిలింది.

మొత్తానికి మత్తు వదలింది. ఇన్నాళ్లు అంటుకున్న బురద తొలగి కడిగిన ముత్యంలా వాళ్లంతా బయటపడ్డారు. అసలు సాక్ష్యాలు లేని కేసుపై ఎందుకిన్నిరోజులు దర్యాప్తు కొనసాగింది. నిజంగానే పొలిటికల్ వెండెట్టాలో వాళ్లను టార్గెట్ చేశారా..? ఆదారాలను నాశనం చేయడంతో బోనులో నిలెబెట్టలేకపోయారా..? ఢిల్లీ లిక్కర్ కేసులో మాజీ ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, మాజీమంత్రి మనీష్ సిసోడియాతో పాటు కల్వకుంట్ల కవితకు ఢిల్లీ కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది. శుక్రవారం నిర్దోషిగా విడుదల చేసింది. మొత్తం 23 మందిని నిర్దోషులుగా తేల్చింది కోర్టు. కేజ్రీవాల్ సిసోడియా, కవితతో పాటు కుల్దీప్ సింగ్, నరేందర్ సింగ్, విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, అరుణ్ పిళ్లై, మోతా గౌతమ్, సమీర్ మహేంద్రు,అమన్‌దీప్ సింగ్ ఢాల్, అర్జున్ పాండే, బుచ్చిబాబు గొరంట్ల, రాజేష్ జోషి, దామోదర్ ప్రసాద్ శర్మ, ప్రిన్స్ కుమార్, అరవింద్ కుమార్ సింగ్, చన్‌ప్రీత్ సింగ్, అరవింద్ కేజ్రీవాల్, దుర్గేష్ పాఠక్, అమిత్ అరోరా, వినోద్ చౌహాన్, ఆశిష్ చంద్ మాథుర్, శరత్ రెడ్డి పేర్లు ఉన్నాయి.

దర్యాప్తులో జరిగిన లోపాలపై కోర్టు సీబీఐపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. వేల పేజీల చార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్ష్యాలు లేవని పేర్కొంది. సిసోడియాపై ప్రాథమికంగా కేసు నిలబడేంత ఆధారాలు చూపడంలో సీబీఐ పూర్తిగా విఫలమైందని ,కేజ్రీవాల్‌పై బలమైన ఆధారాలు లేకుండానే కేసులో చేర్చారని కోర్టు మండిపడింది.చార్జ్‌షీట్‌లో ఉన్న విషయాలు సాక్షుల వాంగ్మూలాలకు సరిపోవడంలేదని కోర్టు వ్యాఖ్యానించింది. చార్జ్‌షీట్‌లో తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు ఉన్నాయని కూడా పేర్కొంది. ప్రధాన నిందితుడిగా పేర్కొన్న కుల్దీప్ సింగ్‌పై ఎటువంటి ఆధారాలు లేకపోయినా అయనను ఏ1గా చేర్చడంపై కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. మద్యం విధానం రూపకల్పన, అమలులో కీలక పాత్ర వహించారని ఆరోపణలు ఎదుర్కొన్న సిసోడియాకు వ్యతిరేకంగా సాక్ష్యాలు లేవని కోర్టు పేర్కొంది. రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపై సరైన ఆధారాలు లేకుండా కేసులో చేర్చడం చట్టపరంగా నేరంగా పరిగణించాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. వీరిపై నిరాధారఆరోపణలు చేస్తూ కేసులు నమోదు చేసిన సీబీఐ అధికారులను విచారించాలని కోర్టు తీర్పు ఇచ్చింది..

మరోవైపు కోర్టు క్లీన్ చిట్ ఇచ్చినంతమాత్రాన వీళ్లంతా సుద్దపూసలేం కాదంటోంది ఢిల్లీ బీజేపీ. ఆల్రెడీ వీరికి ప్రజాకోర్టులో శిక్షపడిందని, పైకోర్టులో తేల్చుకుంటానని చెబుతోంది. విచారణ సమయంలోనే నిందితులంతా చాలా షార్ప్‌గా రియాక్ట్ అయి ఆధారాలను నాశనం చేశారని, మరి సాక్ష్యాలు ఎలా వస్తాయని ప్రశ్నిస్తోంది కమలం పార్టీ. ఇంతటితో కేసు క్లోజ్ కాలేదని, ముందుంది ముసళ్ల పండుగ అంటూ మరో బాంబ్ పేల్చింది. అంటే కేసు ఢిల్లీ కోర్టుతోనే క్లోజ్ కాదని ఇన్‌డైరెక్ట్‌గా బీజేపీ నేతలు చెబుతున్నదాన్ని బట్టి చూస్తే, సుప్రీంకోర్టుకు వెళ్లేయోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మరి ఆధారాలు లేని కేసు, సుప్రీంకోర్టుకు వెళ్తే నిలుస్తుందా అన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. మొత్తానికి మూడేళ్లుగా ఆప్ నేతలను నిద్రలేకుండా చేసిన లిక్కర్ కేసు ప్రస్తుతానికైతే క్లోజయింది. కానీ సమాధానం దొరకని ప్రశ్నలు ఇంకా మిగిలే ఉన్నాయి. లిక్కర్ కేసు ఇప్పటికీ అర్థం కాని బ్రహ్మపదార్థమే. అలాగని ఇలాంటి కేసుల్లో శిక్షలు పడతాయనుకోవడంకూడా మన భ్రమే అంటున్నారు విశ్లేషకులు. అయితే ఆధారాలు లేకుండానే సీబీఐ లాంటి అత్యున్నత దర్యాప్తు సంస్థ కేసును టేకప్ చేసి, ఇన్నిరోజులు విచారణ చేస్తుందా అన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.

మద్యం వ్యాపారంలో నిర్మాణాత్మక మార్పులతో తీసుకొచ్చిన విధానమే ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ. ఇది 2021 నవంబర్‌లో అమల్లోకి వచ్చింది. మామూలుగా 2021కి ముందు ప్రభుత్వ దుకాణాలు, ప్రైవేట్ దుకాణాలు కలిసి నియంత్రిత ధరలతో మద్యం అమ్మకాలు సాగేవి. కానీ కొత్త లిక్కర్ పాలసీ మాత్రం లిక్కర్ వ్యాపారాన్ని పూర్తిగా ప్రైవేట్ పరం చేసింది. ఢిల్లీ ప్రభుత్వం విక్రయాల నుంచి తప్పుకుంది. అంటే ధరలపై ఎలాంటి నియంత్రణ ఉండదు. ప్రైవేట్ దుకాణదారులదే ఫైనల్ డెసిషన్. ఢిల్లీని రిటైల్ జోన్లుగా విభజించి, వాటిని ప్రైవేట్ ఆపరేటర్లకు వేలం వేసింది. లైసెన్సుదారులకు ధరలు నిర్ణయించడంలో పూర్తి స్వేచ్ఛనిచ్చింది. కొత్త పాలసీ ప్రకారం సప్లై చైన్ స్ట్రక్చర్ కూడా మార్చారు. తయారీ దారులు హోల్ సేలర్స్‌గా పనిచేయకుండా రూల్ పెట్టారు. రిటైల్ షాప్స్ తప్పనిసరిగా ఇండిపెండెంట్ హోల్ సేలర్స్ నుంచే స్టాక్ కొనాలని అన్న కండీషన్ పెట్టారు. ప్రొడక్షన్ నుంచి రిటైల్ వరకు ఒకే నెట్ వర్క్ కంట్రోల్‌లో ఉండకూడదనే ఐడియాతో ఈసిస్టమ్‌ను ఆప్ సర్కార్ డిజైన్ చేసింది. ఈపాలసీ ద్వారా ప్రభుత్వం మూడు మెయిన్ గోల్స్ పెట్టుకుంది. నంబర్ 1 ఎక్సైజ్ రెవెన్యూ పెంచడం, నంబర్ 2 లిక్కర్ డిస్ట్రిబ్యూషన్‌లో పారదర్శకత ఉండేలా చూడడం, నంబర్ 3 ఇల్లీగల్ లిక్కర్ సేల్స్ తగ్గించడం. ఇలా మూడు లక్ష్యాలతో ఈపాలసీ 2021 నుంచి 2022 జూలై వరకు అమలైంది. అయితే కొత్త పాలసీపై పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ప్రభుత్వం విత్‌డ్రా చేసుకుంది. లైసెన్స్ కండీషన్స్, షాప్ లొకేషన్స్, అప్రూవల్స్‌పై డిస్ప్యూట్స్ రావడంతో పాలసీపై ప్రభుత్వం వెనక్కి తగ్గింది.అయితే లిక్కర్ పాలసీపై ఎన్నో అనుమానాలను వ్యక్తం చేస్తూ, ఢిల్లీ చీఫ్ సెక్రటరీ నరేష్‌కుమార్ గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. 2022 జూలైలో నరేష్ కుమార్ రిపోర్ట్ సబ్మిట్ చేసిన తర్వాత ఇన్వెస్టిగేషన్ ప్రారంభమైంది. పాలసీ మేకింగ్, ఇంప్లిమెంటేషన్ ప్రాసెస్‌లో ఎన్నో అవకవతవకలు ఉన్నాయని రిపోర్ట్‌లో పేర్కొన్నారు. కొన్ని డెసిషన్స్ కేబినెట్ అప్రూవల్స్ లేకుండానే తీసుకున్నారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. ప్రైవేట్ లైసెన్స్ హోల్డర్స్‌కి అండర్ బెనిఫిట్ కలిగించేలా పాలసీని రూపొందించారని రిపోర్ట్‌లో పేర్కొన్నారు. గవర్నర్ ఆదేశాలతో ఒకేసారి రెండు దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగాయి. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవకతవకలు పాల్పడటం, అవినీతి, కుట్ర అంశాలపై సీబీఐ దర్యాప్తు చేపట్టగా, మనీలాండరింగ్‌పై ఈడీ ఇన్విస్టిగేషన్ మొదలైంది. దర్యాప్తు సంస్థల వెర్షన్ ప్రకారం పాలసీ మేకింగ్‌లో చేసిన చేంజెస్, కొన్ని సెలెక్టెడ్ లిక్కర్ హోల్ సేలర్స్ , రిటైలర్స్‌కు బెనిఫిట్ కలిగించేలా ఉన్నాయని, టెండర్ ప్రాసెస్‌లోనూ, లైసెన్స్ ఫీ స్ట్రక్చర్‌లోనూ చేంజెస్ జరిగాయని, అర్హత నియమాలను కూడా వారికి అనుగుణంగా మార్చారని అడ్మినిస్ట్రేషన్ ప్రొసీడింగ్స్ ఫాలో కాలేదని సీబీఐ ఆరోపించింది. పాలసీ డెసిషన్స్ వల్ల ప్రైవేట్ ఏజెన్సీలు ఫైనాన్షియల్ పరంగా లాభం పొందగా, ప్రభుత్వ ఖజానాకు భారీగా లాస్ వచ్చిందని దర్యాప్తు సంస్థలు వాదించాయి. హోల్ సేల్ మార్జిన్ స్ట్రక్చర్ మార్చడం కేసులో కీలకంగా ఉందని టర్నోవర్ రిక్వైర్ మెంట్ తగ్గించడంవల్ల కొన్ని కంపెనీలు లైసెన్స్ పొందే అవకాశం వచ్చిందని కోర్టుకు తెలిపింది.

అప్పటి ఎక్సైజ్ మంత్రిగా ఉన్న మనీష్ సిసోడియా పాలసీ డెసిషన్‌లో కీరోల్ వహించారన్న దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. పాలసీ డ్రాఫ్ట్ డిస్కషన్ సమయంలో చేంజెస్ జరిగాయని, కొన్ని డెసిషన్స్ సెలెక్టెడ్ డిస్ట్రిబ్యూటర్స్‌కు అడ్వాంటేజ్‌గా ఇచ్చాయని ఆరోపిస్తూ, 2023 ఫిబ్రవరిలో మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్ట్ చేసింది. తరువాత మనీలాండరింగ్ కేసులోనూ అరెస్ట్ చేశారు. అయితే కేబినెట్ నిర్ణయాల ప్రకారమే పాలసీ తీసుకొచ్చారని, ఇల్లీగల్ పేమెంట్ తీసుకున్నట్లు ఎక్కడా ఆధారాలు లేవని డిఫెన్స్ వాదించింది. మొదట ఎఫ్ఐఆర్‌లో పేరు లేకపోయినా, లేటర్ స్టేజ్‌లో అరవింద్ కేజ్రీవాల్ పై కూడా అలిగేషన్స్ వచ్చాయి. కొన్ని బిజినెస్ గ్రూప్స్‌కి పాలసీ బెనిఫిట్స్ ఇవ్వడానికి కుట్ర జరిగిందని ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీస్ ఆరోపిస్తూ కేజ్రీవాల్‌ను 2024 మార్చిలో ఈడీ అరెస్ట్ చేయగా, అదే ఏడాది జూన్‌లో జదీ× కూడా అరెస్ట్ చేసింది. మరోవైపు ఢిల్లీ కొత్త మద్యం పాలసీ ఆ రాష్ట్రానికి సంబంధించిందే అయినా, దక్షిణాదికి చెందిన పలువురు రాజకీయ నాయకులతోపాటు వారి సన్నిహితులకు కూడా ఈ అవినీతి, అక్రమాల్లో సంబంధం ఉందని దర్యాప్తు సంస్థలు చార్జిషీట్లలో పేర్కొన్నాయి. ముఖ్యంగా తెలంగాణకు చెందిన కవిత, ఆమె భర్తకు కూడా ఇందులో పాత్ర ఉందంటూ సీబీఐ, ఈడీ చార్జిషీట్లలో పలుమార్లు ప్రస్తావించాయి. అలాగే ఏపీకి చెందిన వైసీపీ సిట్టింగ్ ఏంపీ మాగుంట శ్రీనివాసరెడ్డితోపాటు ఆయన కుమారుడికి కూడా సంబంధమున్నట్లు ఆరోపణలున్నాయి. వందల కోట్ల రూపాయలు చేతులు మారినట్లు వార్తలొచ్చాయి. ఇందులో తెరవెనుక ఉండి, తమ సన్నిహితుల ద్వారా కథంతా నడిపినట్లు దర్యాప్తు సంస్థలు ఆరోపించాయి. పాలసీ రూపకల్పన సమయంలోనే ఎమ్మెల్సీ కవిత ప్రతినిధులుగా అరుణ్ రామచంద్ర పిళ్లై, అభిషేక్ బోయినపల్లి, ఆడిటర్ బుచ్చిబాబు వ్యవహరించారని ఈడీ వెల్లడించింది. ఇండో స్పిరిట్స్ కంపెనీలో భాగస్వామిగా చేరేందుకు కవిత ఆసక్తి చూపినట్లు ఈడీ పేర్కొంది. కవిత, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి, ముత్తా గౌతమ్ సౌత్ గ్రూప్ పేరుతో ఒక్కటైనట్లు పేర్కొంది. ఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్‌లో జరిగిన సమావేశంలో , కవితతో చర్చించి 65శాతం వాటాలకు సమీర్ మహేంద్రు అంగీకరించినట్లు ఈడీ కోర్టుకు ఇచ్చిన నివేదికలో వివరించింది. నిందితుల్లో పలువురు ఈ కేసులో సాక్ష్యాధారాలు దొరకకుండా ఉండేందుకు కోట్ల రూపాయల విలువ చేసే మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు ధ్వంసం చేశారని, ఎప్పటికప్పుడు కొత్త ఫోన్లు, సిమ్ కార్డులు మార్చారని దర్యాప్తు సంస్థలు వాటి నంబర్లతోసహా చార్జిషీట్లలో పేర్కొన్నాయి. ఇదేమీ సాధారణ విషయం కాదు. పట్టుబడి, జైల్లో మగ్గినవారంతా సామాన్యులు కాదు. అప్పట్లో ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు, మంత్రులు, మాజీ ఎంపీలు.. ఆయా రాష్ట్రాల్లో రాజకీయంగా కీలకనేతలు..ఢిల్లీలో సంప్రదాయ పార్టీల కంచుకోటలను బద్దలు కొట్టి, టోటల్ రాజకీయ సమీకరణాలనే మార్చేసిన పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ. హ్యాట్రిక్ విజయాలతో ఢిల్లీ గద్దెపై తిరుగులేని పార్టీగా ఆధిపత్యం చలాయించింది. అలాంటి ఆప్ ..లిక్కర్ కేసు తర్వాత ఏక్‌దమ్ చతికిలపడింది. ఆ పార్టీ అధినేత, కీలకనేతలు జైలుకు వెళ్లడంతో పార్టీపై భారీ ఇంపాక్ట్ పడింది. కేజ్రీవాల్ సుమారు 156 రోజులు జైలు జీవితం గడిపారు 2024 సెప్టెంబర్‌లో సుప్రీంకోర్ట్ బైల్ వచ్చాక విడుదలైనా ఆప్ పుంజుకోలేకపోయింది. ఒక సిట్టింగ్ సీఎం అరెస్ట్ కావడం నేషనల్ పొలిటికల్ డిబేట్‌గా మారింది. దాని ఫలితంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ భారీ ఓటమినే కాదు, అవమానాలను మూటగట్టుకుంది. అందుకే కోర్టు క్లీన్ చిట్ ఇచ్చాక ఆయన భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. మరోవైపు బీజేపీ , ఆప్ నేతలు కుమ్మక్కు కావడం తోనే ఇలా జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది. బీజేపీకి కాంగ్రెస్ మాత్రమే నిజమైన శత్రువు అన్నారు కాంగ్రెస్ నేత పవన్ ఖేరా. ఇదంతా ఒక ఎత్తైతే, తెలంగాణ స్టేట్‌లో కవితపై లిక్కర్ కేసు మరక పడటం మరో ఎత్తు. ఈకేసుతో కవిత వ్యక్తిగతంగానే కాదు, రాజకీయంగానూ తీవ్రంగా నష్టపోయారు. ఆమె అరెస్ట్, హియరింగ్స్.. తెలంగాణ పాలిటిక్స్‌లో ఇది హై-ఇంపాక్ట్ ఈవెంట్‌గా మారింది.మరోవైపు బీఆర్ఎస్ టాప్ లీడర్ అరెస్ట్ కావడం పార్టీ ఇమేజ్‌పై డైరెక్ట్ ప్రెజర్ తెచ్చింది. కవిత అరెస్ట్ టైమింగ్ పొలిటికల్ కాంటెక్స్ట్‌లో పెద్ద డిబేట్‌కు దారి తీసింది. అయితే రెండేళ్ల కిందట టీవీ9 మేనేజింగ్ ఎడిటర్ రజనీకాంత్ ఇంటర్వ్యూలో మాజీసీఎం కేసీఆర్ మాట్లాడారు.ఇదంతా రాజకీయ కక్ష్యలో భాగమేనని, తన బిడ్డ కడిగిన ముత్యంలా బయటకు వస్తుందని ధీమాగా చెప్పుకొచ్చారు కేసీఆర్. అయితే రెండేళ్ల తర్వాత పరిస్థితులు మారిపోయాయి. లిక్కర్ కేసు పుణ్యమాని కవితకు తన కుటుంబానికి గ్యాప్ ఏర్పడింది. కవిత అరెస్ట్ వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందన్న భావన బీఆర్ఎస్ శ్రేణుల్లో ఇప్పటికీ వ్యక్తమవుతోంది. ఇదే అభిప్రాయాన్ని మాజీ మంత్రి కేటీఆర్ కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిన తర్వాత కూడా ట్వీట్ చేశారు. తన అన్నచేసిన ట్వీట్‌పై కవిత కాస్త కోపంగానే రియాక్ట్ అవుతూ, తన అరెస్ట్‌కు బీఆర్ఎస్ ఓటమికి సంబంధంలేదన్నారు. బీఆర్ఎస్ ఓడిపోవడానికి లిక్కర్ కేసే కారణమని ప్రచారం చేశారని, తనపై తప్పుడు ప్రచారం చేసినప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఓటమిని తనపై రుద్దాలని చూస్తే ప్రజలు ఊరుకోరన్నారు కవిత.

ఇలా ఒక కీలకనేతల రాజకీయాన్ని తలకిందులు చేసిన లిక్కర్ కేసు ప్రస్తుతమైతే క్లోజ్ అయింది. అయినా ఇంకా సమాధానం దొరకని ప్రశ్నలు ఎన్నో వినిపిస్తున్నాయి. దర్యాప్తు సంస్థలు సమర్పించిన వేల పేజీల సాక్ష్యాల్లో నేరాన్ని నిర్ధారించే ప్రాథమిక ఆధారాలు లేవని కోర్టు తేల్చిచెప్పడం, మన వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోందంటున్నారు విశ్లేషకులు. అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత వంటి నేతలు నెలల తరబడి జైలు శిక్ష అనుభవించడం వెనుక ఉన్న ప్రధాన కారణం మనీ లాండరింగ్ నిరోధక చట్టం లోని కఠినమైన నిబంధనలే. ఈ చట్టం కింద ఒక వ్యక్తిని అరెస్ట్ చేస్తే, వారు నిర్దోషులని నిరూపించుకునే భారం నిందితులపైనే ఉంటుంది. దీనివల్ల విచారణ పూర్తికాకముందే శిక్ష గా పరిణమించే సుదీర్ఘ జైలు జీవితాన్ని వారు గడపాల్సి వచ్చింది. రాజకీయ నేతలకు పరువే ప్రదాన ఆస్తి. ఇలాంటి కేసులతో వారి పర్సనల్ లైఫ్, ఫ్యామిలీ ప్రిస్టేజ్, పొలిటికల్ మైలేజ్ పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉంది. కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కవిత విషయంలో ఇదే జరిగిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజల దృష్టిలో ఒకసారి నిందితులు గా ముద్ర పడిన తర్వాత, కోర్టు నిర్దోషులుగా ప్రకటించినా ఆ ముద్రను చెరిపివేయడం కష్టమవుతుందని, ఇది కేవలం వ్యక్తులపై జరిగిన దాడి మాత్రమే కాదు, తాము ప్రాతినిధ్యం వహించే పార్టీల మనుగడపై కూడా పెద్ద దెబ్బ తీస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లిక్కర్ కేసు బాధితులుతగిన సాక్ష్యాలు లేకుండా అభియోగాలు మోపడం, కోర్టులో నిలబడని వాదనలు వినిపించడం వల్ల దర్యాప్తు సంస్థల విశ్వసనీయత ప్రశ్నార్థకమవుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకవేళ విచారణాధికారులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు పెట్టినట్లు తేలితే, వారిపై చర్యలు తీసుకునే బలమైన చట్టాలు మన దగ్గర లేవు..వీటిపైఇప్పటికైనా విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందంటున్నారు పరిశీలకులు. మరోవైపు లిక్కర్ కేసుపై ట్రయల్ కోర్టు క్లీన్ చిట్ ఇచ్చినంతమాత్రాన అప్పుడే కేసు ముగిసినట్లు కాదు. ఇంకా మూడు లేయర్లలో సీబీఐ సవాల్ చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ, సీబీఐ హైకోర్టుకు వెళ్లింది. మరి హైకోర్టులో ఏం జరుగుతుందో చూడాలి.

## మల్లికార్జున ముత్యాపై పోక్సో కేసు..

యాదగిరి జిల్లాలో స్వయం ఘోషిత దేవమానవుడు మల్లికార్జున ముత్యాపై పోక్సో కేసు నమోదు కావడం సంచలనం రేపింది. ఒక బాలికతో అనుచితంగా ప్రవర్తించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటన సమయంలో అక్కడున్న భక్తులు ఎవరూ అడ్డుకోకపోవడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్నాటక యాద్గిరి జిల్లాలో స్వయం ప్రకటిత దైవాంశ సంభూతుడు, ముఖం చూసి.. పేరు, తల్లిదండ్రులు పేర్లు, ఫోన్ నంబర్ చెప్పగలను అంటూ బీరాలు పలుకుతూ హడావిడి పర్సన్ మల్లికార్జున ముత్యాకు మూడింది. తాజాగా ఆయనపై పోక్సో కేసు నమోదైంది. బాలికతో అనుచితంగా ప్రవర్తించారంటూ.. మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు ఫిర్యాదు చేయడంతో శహపుర తాలూకా గోగి పోలీస్ స్టేషన్‌లో ముత్యాపై కేసు నమోదు చేశారు. బాలికతో అతను ఇబ్బందికరంగా ప్రవర్తించిన వీడియోలు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌లో వైరల్ అవుతున్నాయి. అతను చిన్నారితో అసభ్యంతో ప్రవర్తిస్తున్న సమయంలో చుట్టూ చాలామంది ఉన్నారు. కానీ ఒక్కరు కూడా అతనికి అడ్డు చెప్పకపోవడం గమనార్హం. మరోవైపు బాలల రక్షణ కమిషన్ కూడా ఈ ఘటనపై





సీరియస్ అయింది. పోలీసుల నుంచి పూర్తి రిపోర్ట్ తెప్పించుకుంది.అయితే ఘటనపై ముత్యా వివరణ ఇచ్చాడు. తాను ఆ బాలికను కుమార్తెలా భావించి.. సరదాగా ఆట పట్టించినట్లు చెప్పుకొచ్చాడు. తనకు ఏ చెడు ఉద్దేశం లేదని.. ఒక కుమార్తెను తండ్రి చూసేలా.. తాను ఆ చిన్నారిని చూసినట్లు వివరించాడు. దీనిపై పోలీసులు ఆదేశిస్తే.. విచారణకు హాజరు అవుతానన్నారు. భక్తులు 'అప్పాజీ' అని పిలిచుకునే ముత్యా ప్రస్తుతం అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. ఆయన తెలంగాణలోని ఓ ప్రాంతంలో తలదాచుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.కాగా మల్లికార్జున ముత్యా బాలిక శరీరాన్ని తాకుతూ డ్యాన్స్ చేయడం, ముక్కు పిండడం, గొంతు పట్టుకుని మంచం మీదకు తోయడం వంటివి వైరల్‌గా మారిన వీడియోల్లో ఉన్నాయి. ఆ పాప మైనర్ కనుక.. తన డీటేల్స్, ఫోటోలు, వీడియోలు వైరల్ చేయొద్దని టీవీ9 తెలుగు బాధ్యతాయుతంగా మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తోంది.

# తమిళనాట చిన్నమ్మ కొత్త పార్టీ.. మద్ధతు ఎవరికంటే..?

తమిళనాడు రాజకీయాలు రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. 234 అసెంబ్లీ నియోజకవర్గాలు కలిగిన తమిళనాడు అసెంబ్లీకి త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ చివరి వారం లేదా మే తొలి వారంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు, నేతలు ఎత్తుకు పైఎత్తులు, నక్క జిత్తులతో పొత్తు రాజకీయాలను రక్తికట్టిస్తున్నారు. ఎప్పుడు ఏ పార్టీ, ఏ నాయకుడు ఎవరితో జతకట్టుతారో చెప్పలేని పరిస్థితి నెలకొంటోంది.

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముంగిట తమిళనాడు రాజకీయం రోజుకో మలుపు తిరుగుతోంది.. మొన్నటి వరకు అక్కడ ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నది డీఎంకే, అన్నాడీఎంకే రెండు కూటములు మాత్రమే.. తాజాగా ఈ ఎన్నికల్లో నటుడు విజయ్ స్థాపించిన టివికే కూడా బరిలో ఉంది. ఇవి చాలదు అన్నట్లు ఇప్పుడు కొత్త పార్టీతో జయలలిత నెచ్చెలి శశికళ కూడా వస్తున్నారు. అంటే ఈ సారి తమిళనాడు ఎన్నికల పోరులో చతుర్ముఖ పోరు తప్పేలా లేదన్న టాక్ వినిపిస్తోంది. అయితే ఉన్నట్టుండి చిన్నమ్మ రాజకీయ పార్టీ ఏర్పాటు ఎవరి కోసం..? అదే ఇపుడు ఆ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలిత ఉన్నప్పుడు అన్ని తానే నడిపిన నాయకురాలు శశికళ అన్నది అందరికీ తెలిసిన విషయం. జయలలిత మరణం తర్వాత అక్రమాస్తుల కేసులో జైలుకెళ్లి విడుదలైన తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటున్న శశికళ ఇప్పుడు సొంతంగా రాజకీయ పార్టీ ప్రకటన చేశారు. ఇప్పటికే శశికళ మేనల్లుడు టీటీవీ దినకరన్ ఆధ్వర్యంలో ఓ పార్టీ ఉంది. మళ్లీ ఎప్పుడు శశికళ మరో పార్టీ పెట్టాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? అన్నదే ఇప్పుడు తమిళనాడులో చర్చినీయాంశంగా మారగా ఎందుకు అన్నది కూడా అందరికీ తెలిసిన విషయమే అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. తమిళనాడులో గతంలో రెండు కూటముల్లో ఉన్న పార్టీలు ఇప్పుడు అదే చోట లేదు. ఏ పార్టీ ఎప్పుడు ఏ కూటమిలో ఉంటుందో చెప్పలేని పరిస్థితి.. ఒకప్పుడు డీఎంకే తో ఉన్న పార్టీలు అన్నా డీఎంకే తో కలిస్తే తాజాగా అటు నుంచి ఇటు..ఇటు నుంచి అటు మారాయి.. ఇక అన్నా డీఎంకే లో చక్రం తిప్పిన నేతలు మాజీ ముఖ్యమంత్రి సైతం డీఎంకే గెలుపు కోరుతుండడం మరింత ఆసక్తిని రేపుతున్నాయి. ఆసక్తికరమైన రాజకీయాలకు కేరాఫ్ గా నిలిచే తమిళనాడులో ఇపుడు చిత్ర విచిత్రాలు



జరుగుతున్నాయి.. తాజా పరిణామాలు అక్కడి రాజకీయాల్లో సంచలనంగా మారాయి. మొదటి నుంచీ డీఎంకే , అన్నాడీఎంకే అంటే ఉప్పు.. నిప్పు.. రెండు పార్టీల నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. అయితే తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కీలక నేతల ఆలోచనా తీరులో మార్పు వస్తోంది. జయలలిత ఉన్నపుడు అన్నీ తానై నడిపిన శశికళకు కూడా ఇప్పుడు డీఎంకే గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నట్లు తాజా పరిణామాలు చెబుతున్నాయి.

ఒకప్పుడు డీఎంకేతో సుదీర్ఘ కాలం కలిసి నడిచిన పీఎంకే పార్టీ ఇప్పుడు అన్నాడీఎంకే బీజేపీ కూటమితో జతకట్టింది. పీఎంకే అంటే తమిళనాడులో బలమైన వన్నియర్ సామాజికవర్గ ఓటు బ్యాంకు కలిగిన పార్టీ.. ఇక నటుడు దివంగత విజయ్ కాంత్ కు చెందిన డీఎండీకే పార్టీ డీఎంకే తో చేతులు కలిపింది. గతంలో 2011 ఎన్నికల్లో జయలలితతో కలిసి పోటీ చేసి విజయం సాధించి అధికారం దక్కించుకున్న చరిత్ర విజయ్ కాంత్ పార్టీకి ఉంది. అలాంటిది ఇపుడు అనూహ్యంగా డీఎంకేతో జత కట్టింది డీఎండీకే. పీఎంకే, డీఎండీకే అటు ఇటు మారాయి.


ఇక కీలకమైన మరో రెండు పరిణామాలు కూడా ఉన్నాయి.. అందులో ఒకటి మాజీ సీఎం జయలలిత నమ్మిన బంటు ఓ పన్నీర్ సెల్వం డీఎంకే కు మద్దతుగా నిలవడం. సీఎం స్టాలిన్‌తో మాజీ సీఎం ఓపీఎస్ భేటీ అయిన స్టాలిన్‌కు మద్దతు తెలిపారు. డీఎంకే ఐదేళ్ల పాలనను పొగిడిన ఓపీఎస్.. వచ్చే ఎన్నికల్లో డీఎంకే మళ్లీ గెలుస్తుందని జోస్యం చెప్పారు. డీఎంకే పాలనపై ప్రజల్లో నమ్మకం ఉందని ఓపీఎస్ అన్నారు.

తమిళనాడులో గంటగంటకు మారుతున్న రాజకీయ పరిణామాలతో ఎవరు ఎప్పుడు ఎవరితో కలుస్తారో గ్యారెంటీ లేని పరిస్థితి నెలకొంటోంది.కాగా అన్నాడీఎంకే టార్గెట్ గా పలు రాజకీయ పార్టీలు రాజకీయ చదరంగంలో పావులు కదుపుతున్నాయి. ఒకప్పుడు తాను సారథ్యం ఆశించిన అన్నాడీఎంకే టార్గెట్ గా పార్టీ పెట్టేందుకు శశికళ ఏర్పాట్లు చేయడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అన్నాడీఎంకే పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంకులో ప్రధానంగా దేవర్ సామాజిక వర్గం ఉంది. ఈ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత మాజీమంత్రి సెంగోట్టియన్ ఆ పార్టీని వీడి విజయ్ స్థాపించిన టీవీకే పార్టీలో చేరారు. ఇదే సామాజిక వర్గానికి చెందిన మాజీ సీఎం పన్నీర్ సెల్వం డీఎంకే కు మద్దతుగా నిలుస్తున్నారు. మరో వైపు అదే సమాజిక వర్గానికి చెందిన శశికళ కూడా కొత్తగా పార్టీని ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. ఇవన్నీ అన్నాడీఎంకే ఓటు బ్యాంకు కు గండి కొట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అన్నాడీఎంకేను మ్యాగ్జిమ్ డ్యామేజ్ చేసి విజయ్ పార్టీకి సహకరించడమే శశికళ ఎత్తుగడ అన్న ప్రచారం కూడా జరుగుతోంది.జయలలిత జయంతి సభలో శశికళ పార్టీ ప్రకటన చేశారు. తమ పార్టీ జెండా అజెండా ఏంటన్నది వివరించారు.. పార్టీ పేరు మాత్రం త్వరలోనే ప్రకటిస్తానని చెప్పారు.. మొత్తానికి ఎన్నికల తేదీని ఈసీ ప్రకటించకముందే తమిళ రాజకీయాలు రంజుగా మారుతున్నాయి.

# మార్చి 1 నుంచి మాడు పగిలే ఎండలతో హడల్!

మార్చి 1 నుంచి మాడు పగిలే ఎండలతో హడల్! అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో మూడ్రోజుల నుంచి పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షాలు కురుస్తున్నాయి. దక్షిణ అంతర్గత కర్ణాటక ప్రాంతం నుంచి మహారాష్ట్రలోని మార్వాడా వరకు వ్యాపించి ఉన్న ద్రోణి వాయువ్య దిశగా కదులుతుంది. దీని ప్రభావంతో శుక్రవారం సంగారెడ్డి, రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని..: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకున్నాయి. అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో మూడ్రోజుల నుంచి పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షాలు కురుస్తున్నాయి. దక్షిణ అంతర్గత కర్ణాటక ప్రాంతం నుంచి మహారాష్ట్రలోని మార్వాడా వరకు వ్యాపించి ఉన్న ద్రోణి వాయువ్య దిశగా కదులుతుంది. దీని ప్రభావంతో శుక్రవారం సంగారెడ్డి, రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఐ ప్రభావంతో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉండి, కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో 4.36 సెంటీమీటర్ల మేర అత్యధిక వర్షపాతం నమోదైంది. మహబూబాబాద్ జిల్లా గూడూరులో





అత్యల్పంగా 1.38 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక సిద్దిపేట, వికారాబాద్, వరంగల్, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, జయశంకర్ భూపాలపల్లి వంటి పలు జిల్లాల్లో మోస్తరు వర్షం కురిసింది. ఈ అకాల వర్షాలకు రైతులు దారుణంగా నష్టపోతున్నారు. పలు జిల్లాల్లో మొక్కజొన్న, శనగ, జొన్న పంటలు నేలకొరిగాయి. గింజ పాలు పోసుకునే దశలో మొక్కజొన్న నేలవాలడంతో ఎదుగుదల కష్టమని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెబుతున్నారు. పలు ప్రాంతాల్లో శుద్ధి చేసి ఆరబెట్టిన పసుపు గాలివానకు తడిసిపోయింది.అయితే శనివారం నుంచి వాతావరణం సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉంది.

ఉక్కపోతలు కూడా రేపట్నుంచి మొదలవుతాయని వాతావరణ కేంద్రం వివరించింది. ప్రస్తుతం రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 33 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 21గా నమోదవుతున్నాయి. మార్చి 1 నుంచి ఎండలు మండిపోతాయని జనాలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

## డిజిటల్ అరెస్టు' పేరుతో మాజీ బ్యాంక్ మేనేజర్‌కు ఉచ్చు.. రూ.1.44 కోట్లు కొట్టేసిన కేటుగాళ్లు..!

డిజిటల్ అరెస్ట్.. ఇదో రకం సైబర్ నేరం. పీక మీద కత్తి పెట్టరు.. ఆయుధాలతో బెదిరించరు.. జస్ట్ వీడియో కాల్ చేస్తారంతే..! పుట్టుపుర్వోత్తరాలు చదువుతూ బెదరగొడతారు. అకౌంట్లలో కోట్ల రూపాయలు కాజేస్తారు. ఒకవైపు నేరగాళ్ల భరతం పడుతున్నారు పోలీసులు. అయినప్పటికీ ఏదో ఒక చోట రెచ్చిపోతున్నారు.

డిజిటల్ అరెస్ట్.. ఇదో రకం సైబర్ నేరం. పీక మీద కత్తి పెట్టరు.. ఆయుధాలతో బెదిరించరు.. జస్ట్ వీడియో కాల్ చేస్తారంతే..! పుట్టుపుర్వోత్తరాలు చదువుతూ బెదరగొడతారు. అకౌంట్లలో కోట్ల రూపాయలు కాజేస్తారు. ఒకవైపు నేరగాళ్ల భరతం పడుతున్నారు పోలీసులు. అయినప్పటికీ ఏదో ఒక చోట రెచ్చిపోతున్నారు. తాజాగా హైదరాబాద్‌లో మరో వ్యక్తి మాయగాళ్ల వలలో చిక్కి నిండా మునిగిపోయాడు. ఏకంగా మాజీ బ్యాంక్ మేనేజర్ నుంచే కోట్ల రూపాయలు కొల్లగొట్టారు.మరొక మాజీ బ్యాంక్ మేనేజర్ డిజిటల్ అరెస్ట్ కు గురయ్యాడు. ప్రముఖ బ్యాంక్‌లో మేనేజర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందాడు. 76 ఏళ్ల వృద్ధుడైన ఆ వ్యక్తి మోసగాళ్ల వలలో పడి రూ.1.44 కోట్లు కోల్పోయాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జనవరి 17వ తేదీన బాధితుడికి తెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తమను ముంబై యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అధికారులమని పరిచయం చేసుకున్నారు మోసగాళ్లు. ఆయన ఆధార్ వివరాలు ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన బ్యాంక్ ఖాతాలకు ఉపయోగించారని బెదిరించారు. కేసు సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, వెంటనే సహకరించకపోతే అరెస్ట్ చేస్తామని భయపెట్టారు. ఈ క్రమంలో "డిజిటల్ అరెస్ట్"లో ఉన్నారని చెప్పి వీడియో కాల్స్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు నటించారు. కేసు నుంచి బయటపడేందుకు తాము సూచించిన ఖాతాల్లో డబ్బులు జమ చేయాలంటూ హుకుం జారీ చేశారు.

ఇలా జనవరి 28 నుంచి ఫిబ్రవరి 19 మధ్య కాలంలో వివిధ బ్యాంక్ ఖాతాలకు మొత్తం 13 విడతల్లో రూ.1.44 కోట్లు బదిలీ చేయించుకున్నారు. డబ్బు చెల్లిస్తే తన పేరు క్లియర్ అవుతుందని, విచారణ పూర్తయ్యాక మొత్తం రీఫండ్ చేస్తామని నమ్మబలికారు. అంతేకాకుండా ఒక నకిలీ అండర్ టేకింగ్‌పై సంతకం చేయించి, కుటుంబ సభ్యులకు విషయం చెప్పొద్దని హెచ్చరించారు. ఇటీవల మోసగాళ్లు మరో రూ.17 లక్షలు డిమాండ్ చేయడంతో బాధితుడికి అనుమానం వచ్చి కుటుంబ సభ్యులతో చర్చించారు. ఆ తరువాత సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) మరియు ఐటీ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుల కోసం వేట మొదలుపెట్టారు.

డిజిటల్ అరెస్ట్ పేరిట జరుగుతున్న ఈ తరహా మోసాలపై సైబర్ పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఏ ప్రభుత్వ సంస్థ కూడా ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా డబ్బులు అడగదని, ఇలాంటి కాల్స్ వస్తే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు ఇలాంటి మోసాల బారిన పడే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

## వలస పక్షుల స్వర్గధామం కవ్వాల్‌లో ఇప్పుడు భయపెడుతున్న గుడ్లగూబలు!



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, కవ్వాల్ అభయారణ్యం, సమీప ప్రాంతాల్లో పక్షుల గణన జరిగింది. కౌటాల అటవీ ప్రాంతంలో అరుదైన చంద్రముఖ గుడ్లగూబ గాయాలతో కంటపడగా, అటవీ శాఖ రక్షించి చికిత్స అందించింది. కవ్వాల్ టైగర్ జోన్‌తో పాటు ఇతర జలవనరుల్లో స్థానిక, ఆర్కిటిక్ వలస పక్షులతో సహా వందలాది జాతులను గుర్తించారు. వలస పక్షుల సంఖ్య పెరుగుతుండటంతో అటవీ శాఖ వాటి రక్షణకు చర్యలు చేపట్టి, స్థానికుల సహకారం కోరుతోంది.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కవ్వాల్ అభయారణ్యంతో పాటు సమీప ప్రాంతాల్లో పక్షుల గణన కొనసాగింది. ఈ గణనలో భాగంగా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ అటవీ డివిజన్ పరిధిలోని కౌటాల అటవీ ప్రాంతంలో పలు రకాల అరుదైన పక్షులను గుర్తించారు అటవిశాఖ అదికారులు. అందులో వింతగా కనిపించింది గుడ్లగూబ జాతికి చెందిన ఓ పక్షి. మునుపెన్నడు చూడని విచిత్ర ఆకారంతో ఉండటంతో స్పెషల్ జాబితాలో చేర్చింది అటవిశాఖ.కౌటాల అటవీ ప్రాంతం వైపు వెళ్లిన ఓ వ్యక్తికి ఈ అరుదైన గుడ్లగూబ కంటపడింది. అది గాయపడి ఉన్నట్లు గమనించి, ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో అటవీ అధికారులు అక్కడికి చేరుకొని ఆ గుడ్లగూబను పశువైద్య శాలకు తీసుకువెళ్లి వైద్యం చేయించారు. పక్షిని కాపాడి తమకు సమాచారం ఇచ్చిన వ్యక్తిని అభినందించారు. ఈ అరుదైన గుడ్లగూబను బార్న్ ఓల్ అని పిలుస్తారని.. దీనిని తెలుగులో చంద్రముఖ గుడ్లగూబ అని పిలుస్తారని ఎఫ్.ఆర్.ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు.అటు కవ్వాల్ టైగర్ జోన్లో ను పక్షుల కిలకిల రావాలు ఆకట్టు కుంటున్నాయి. స్థానిక పక్షులతో పాటు మైగ్రేట్ పక్షులను అధికారులు గుర్తించారు. టైగర్ జోన్ వ్యాప్తంగా ఇటికాస్ సంస్థ చేసిన సర్వేలో 264 పక్షులను గుర్తించగా, అందులో జన్నారం అటవీ డివిజన్లోని కిష్టాపూర్ చెరువులోనే 80 రకాల పక్షులను గుర్తించినట్లు వన్యప్రాణుల పరిశోధకుడు, ఇటికాస్ ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ ఎనగందుల వెంకట్ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ చెరువులోను ఆసియా వాటర్ బర్డ్ సెన్సెస్ వారితో కలిసి పక్షుల గణన చేపట్టారు. ఈ సందర్భంగా దేశీయ, విదేశీయ పక్షులు కలిపి సుమారు 109 రకాల పక్షులను నమోదు చేశారు. వీటిలో 39 జాతుల పక్షులు ఆర్కిటిక్ ఖండం నుండి వలస వచ్చిన పక్షులు ఉన్నట్లు గుర్తించారు.వలస పక్షులు టైగర్ జోన్ పరిధిలో, జన్నారం అటవీ డివిజన్ పరిధిలో ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడంపై అటవీశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కవ్వాల్ అభయారణ్యం లో వలస పక్షుల సంఖ్య పెరుగుతుండటంతో వాటి రక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది అటవిశాఖ. సమీప చెరువుల వద్ద నిఘా పెంచింది. వలస పక్షులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై కూడా ఉందంటూ స్థానికుల సాయం కోరుతోంది.

## 'రోడ్లు ఊడ్చే స్వీపర్ల నెల జీతం రూ.2 లక్షలు.. గవర్నర్ల కంటే వీళ్ల జీతాలే ఎక్కువ'.. వేతన సవరణ చట్టంతో కొత్త చిక్కులు




రాష్ట్రంలో సీనియర్ స్వీపర్ల నెల జీతం రూ.2 లక్షలకు పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు అన్నారు. వరుసగా వేతన సవరణ కమిషన్లు (ప్రా=జూ) అమలు కారణంగా తెలంగాణ విద్యుత్ సంస్థల్లో 20 సంవత్సరాల అనుభవం ఉన్న సీనియర్ స్వీపర్ల సంపాదన ఈ మేరకు పెరిగినట్లు ఆయన వెల్లడించారు. 16వ ఆర్థిక సంఘం సిఫార్సులపై సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.. 2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు రూ.1600 కోట్లుగా ఉన్న పెన్షన్లు జీతాల బిల్లు.. గత పదేళ్లలో నాలుగు రెట్లు పెరిగి ఇప్పుడు రూ.6,000 కోట్లకు చేరిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు అన్నారు. వేతన సవరణ కమిషన్ల సిఫార్సుల అమలుతో కొన్ని విద్యుత్ సంస్థల్లో సీనయిర్ స్వీపర్ల జీతం నెలకు రూ.2 లక్షలకు పెరిగిందని అన్నారు. ఇక విద్యుత్ సంస్థల చీఫ్ ఇంజనీర్ల జీతం రూ.7 లక్షలకు చేరుకుంటుందని ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు పేర్కొన్నారు. వరుస వేతన సవరణల కారణంగా జీతం, పెన్షన్ వ్యయం 300 శాతం పెరిగడంతో స్థిర వ్యయం గణనీయ స్థాయికి చేరిందని ఆయన అన్నారు. ఆశ్చర్యమేమంటే.. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఇప్పుడు ×ూూ అధికారులు, గవర్నర్ కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి సవరించడం వల్ల విద్యుత్ సంస్థల్లో జీతాలు తులనాత్మకంగా ఎక్కువగా ఉన్నాయన్నారు.ప్రభుత్వ ఉద్యోగాలకు ఉన్న ఈ అధిక జీతాలు ఉద్యోగాల పోటీని మరింత తీవ్రతరం చేశాయనడానికి ఇటీవల ప్రకటించిన 563 గ్రూప్1 పోస్టులను ఉదాహరణగా చెప్పారు. ఈ పోస్టులకు దాదాపు నాలుగున్నర లక్షల మంది అభ్యర్థులు పోటీ పడ్డారని ప్రధాన కార్యదర్శి అన్నారు. అన్ని వర్గాల అభ్యర్థులు యేళ్లతరబడి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపరేషన్ సాగిస్తున్నారు. ఇది వృద్ధి చెందుతున్న కోచింగ్ పరిశ్రమకు ఆజ్యం పోస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే తెలంగాణ ప్రభుత్వం బలమైన ఆర్థిక పనితీరు వల్ల వ్యయాన్ని భరించి, దాదాపు 11% వృద్ధిని,ఆదాయ వనరులలో స్థిరమైన పెరుగుదలను చూపుతున్నట్లు వెల్లడించారు. సబ్సిడీల కోసం బలమైన డిజిటల్ మౌలిక సదుపాయాలను సృష్టించామని, రైతు బంధు కింద రూ. 7,000 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో కేవలం 6% మాత్రమే జుతీతీశీతీ రేటు ఉందని ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి 10 సంవత్సరాలలో ప్రభుత్వం దాదాపు రూ.15 లక్షల కోట్లు ఖర్చు చేసింది. అందులో దాదాపు రూ.12 లక్షల కోట్లు జీతాలు, పెన్షన్లు, రుణ చెల్లింపుల కోసమే వెచ్చించినట్లు తెలిపారు. దాదాపు రూ.3 లక్షల కోట్లు మూలధన వ్యయంకి వెళ్లాయి. ఆస్తుల అమ్మకాల ద్వారా దాదాపు రూ.15,000 కోట్లు మాత్రమే ఉత్పత్తి వచ్చింది.అయితే తెలంగాణ రాష్ట్రానికి సొంత వనరులు, పన్నుల వృద్ధి ఉందని కూడా ఆయన అన్నారు. గతంలో రాష్ట్రానికి సొంత వనరులు లేకపోవడం వల్ల అప్పులు తీసుకోవాల్సి వచ్చేదని ఆయన అన్నారు. ఆర్థిక కమిషన్ నివేదిక ఆర్థిక ఏకీకరణ, బడ్జెట్ వెలుపల రుణాలు, రాష్ట్ర స్థాయిలో పెరుగుతున్న సబ్సిడీల భారంపై ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తిందని ఆయన అన్నారు. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో బడ్జెట్ వెలుపల రుణాలను అరికట్టాల్సిన అవసరాన్ని, నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను లాభదాయకంగా మార్చడానికి వినూత్న పద్ధతులను అనుసరించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. విచక్షణారహిత సబ్సిడీ పథకాలు మూలధన వ్యయం, దీర్ఘకాలిక అభివృద్ధిపై కలిగించే ఒత్తిళ్ల గురించి ఆయన ఈ సమావేశంలో మాట్లాడారు.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹1,60,750.00 | ₹1,62,750.00 |
| ముంబయి | ₹1,59,785.00 | ₹1,58,785.00 |
| న్యూఢిల్లీ | ₹1,59,895.00 | ₹1,58,895.00 |



# వ్యాపారం

## బంగారం ధరలపై బిగ్ న్యూస్..

## ఏప్రిల్ 1 నుంచి కొత్త రూల్.. ఇక నుంచి..



గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌లు, మ్యూచువల్ ఫండ్స్ గోల్డ్ బాండ్స్‌లో పెట్టుబడులు పెట్టేవారికి అలర్ట్. ఏప్రిల్ 1 నుంచి సెబీ కొత్త మార్పులు చేయనుంది. వీటి గురించి ఇన్వెస్టర్లు తెలుసుకోవాల్సిన అవసరముంది. కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి ఎలాంటి మార్పులు రానున్నాయో ఇప్పుడు చూద్దాం.డిజిటల్ గోల్డ్‌లో పెట్టుబడి పెడుతున్నారా..? గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా..? లేదా గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెడుతున్నారా..? అయితే మీకో అలర్ట్.. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(రాజుదీ×) కొత్త నిబంధనలను అమలు చేయనుంది. గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌లు, మ్యూచువల్ ఫండ్స్‌లో ఉండే గోల్డ్, సిల్వర్ ధరలను లెక్కగట్టే విధానంలో సెబీ మార్పులకు శ్రీకారం చుట్టింది. పెట్టుబడిదారులకు పారదర్శకత, స్పష్టత అందించేందుకు సెబీ ఈ మార్పులు చేసింది. కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి ఈ మార్పులు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేసింది. వీటి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఇక నుంచి గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌లు, మ్యూచువల్ ఫండ్స్ ధరలను నిర్ణయించే విధానంలో భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటివరకు లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ ధరల ప్రకారం వీటి విలువను లెక్కగట్టేవారు. కానీ ఇక నుంచి ఈ నిబంధనల్లో సెబీ మార్పులు చేసింది. ఇక నుంచి భారత బులియన్ మార్కెట్ స్పాట్ ధరల ప్రకారం ధరలను నిర్ణయించనున్నారు. భారత గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు, ఎంసీఎక్స్‌లోని ధరలను పరిగణలోకి తీసుకుని వాటి ఆధారంగా లెక్కిస్తారు. ఇప్పటివరకు లండన్ మార్కెట్ ఆధారంగా తీసుకోవడం వల్ల దేశీయ మార్కెట్ ధరలతో పోలిస్తే తేడాలు ఉంటున్నాయి. దీంతో దేశీయ మార్కెట్లకు తగ్గట్లుగా ధరలు ఉండేందుకు సెబీ ఈ నిర్ణయాలు తీసుకుంది. పెట్టుబడిదారులకు పారదర్శకతను అందించడం, మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో దేశీయ మార్కెట్ ధోరణులు ఖచ్చితంగా ప్రతిబింబించేలా చూడటంలో భాగంగా సెబీ ఈ రూల్స్ తీసుకొచ్చింది. ఈ నిర్ణయం 2025లో భారీగా నిధుల ప్రవాహాన్ని అందుకున్న బంగారం, వెండి జుఖీలతో పాటు కమోడిటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్లలో ధర నిర్ణయాలపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు నమ్ముతున్నారు. మ్యూచువల్ ఫండ్స్ అడ్వైజరీ కమిటీలో చర్చించిన అనంతరం లండన్ మార్కెట్ నుంచి దేశీయ మార్కెట్‌కు మార్చాలని సెబీ నిర్ణయించింది. దేశీయ స్పాట్ ధరను నిర్ణయించడానికి మారకపు రేట్లు, కస్టమ్స్ సుంకం, రవాణా ఖర్చులు, పన్నులు, ఇతర స్థానిక సర్దుబాట్లు వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటారు. కొత్త వ్యవస్థ ఈ అనవసరమైన సంక్లిష్ట ప్రక్రియను తొలగిస్తుందని, వాల్యుయేషన్‌ను మరింత పారదర్శకంగా సరళంగా చేస్తుందని సెబీ భావిస్తోంది.

## మార్చి 1 నుంచి పెరగనున్న వీటి ధరలు..

## ఒకేసారి రూ.2,500 పెంపు.. ఇక బాదుడు



కొత్తగా స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాలనుకునేవారికి బిగ్ షాక్ తగిలింది. మార్చి 1వ తేదీ నుంచి స్మార్ట్ ఫోన్ ధరలు పెరగనున్నాయి. దీంతో కొత్తగా స్మార్ట్ ఫోన్ కొనుగోలు చేయాలనుకునేవారు తమ జేబు నుంచి మరింత ఎక్కువ ఖర్చు పెట్టాల్సిందే. ప్రముఖ బ్రాండ్ల స్మార్ట్‌ఫోన్ ధరలన్నీ మరో మూడు రోజుల్లో పెరగనున్నాయి. ఈ మేరకు స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలు ధరల పెంపుకు అంతా సిద్ధం చేసుకున్నాయి. ప్రముఖ స్మార్ట్ ఫోన్ బ్రాండ్లు అయిన వివో, ఐక్యూఓ కంపెనీలు పలు మోడల్స్ ధరలను మార్చి 1 నుంచి పెంచనున్నాయి. ఈ రెండు కంపెనీలు ఇంకా అధికారికంగా ధరల పెంపును ప్రకటించలేదు. కానీ మెమెరీ కాంపోనెంట్ ఖర్చులు పెరగడంతో ధరలను పెంచుతున్నాయి. ర్యామ్, స్టోరేజ్ కాన్ఫిగరేషన్‌ను బట్టి రూ.1,500 నుంచి రూ.2,500 వరకు ఒక్కో స్మార్ట్‌ఫోన్‌పై పెరుగుదల ఉండొచ్చు.

రూ.2500 పెంపు..?


వివో టీ4 సిరీస్, ఐక్యూఓ జెడ్10 లైనప్‌లోని వివిధ స్టోరేజ్ వేరియెంట్ల ధరలు పెరగనున్నాయి. ప్రస్తుతం వివో టీ4 8జీబీ+128జీబీ వేరియెంట్ ఫోన్ ధర రూ.22,999గా ఉండగా.. ఇది రూ.24,999కి పెరగనుంది. ఇక 8జీబీ+256జీబీ వేరియెంట్ ధర రూ.24,999గా ఉండా.. ఇది రూ.26,999కి చేరుకోనుంది. ఇక 12జీబీ+256జీబీ వేరియెంట్ ధర ప్రస్తుతం రూ.26,999గా కొనసాగుతుండగా.. ఇది రూ.28,999కి చేరనుంది. అంటే ప్రస్తుత ధరలపై రూ.2 వేలు పెరగనుంది. ఇక వివో టీ4ఆర్ ఫోన్ల ధరలు కూడా వేరియెంట్‌ను బట్టి రూ.1500 నుంచి రూ.2,500 వరకు పెరగనున్నాయి.

ఇక ఐక్యూఓ ఫోన్ల ధరలు ఇలా..

ఇక ఐక్యూఓ జెడ్ 10 ఫోన్ ధరల విషయానికొస్తే.. అన్ని వేరియంట్ల ఫోన్లపై రూ.2 వేలు పెరగనుంది. ప్రస్తుతం 8+దీ + 128+దీ మోడల్ ధర రూ. 24,999గా ఉండగా.. 8+దీ + 256+దీ వెర్షన్ ధర రూ. 26,999 వద్ద కొనసాగుతోంది. ఇక 12+దీ + 256+దీ కాన్ఫిగరేషన్ ధర రూ. 28,999 వద్ద కొనసాగుతోంది.

# క్రీడలు

## అభిషేక్ శర్మను విమర్శిస్తారా? బ్యాట్ స్వింగ్ చూసి మాట్లాడండి.. పాక్ మాజీ క్రికెటర్ పై అశ్విన్ ఫైర్



టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా యువ సంచలనం అభిషేక్ శర్మ బ్యాటింగ్ శైలిపై గత కొన్ని రోజులుగా పెద్ద చర్చ నడుస్తోంది. ముఖ్యంగా పాకిస్థాన్ మాజీ బౌలర్ మహమ్మద్ అమీర్, అభిషేక్‌ను ఉద్దేశించి చేసిన లప్పేబాజ్(గుడ్డిగా బ్యాట్ ఊపేవాడు) అనే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో దుమారం రేపాయి.

టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా యువ సంచలనం అభిషేక్ శర్మ బ్యాటింగ్ శైలిపై గత కొన్ని రోజులుగా పెద్ద చర్చ నడుస్తోంది. ముఖ్యంగా పాకిస్థాన్ మాజీ బౌలర్ మహమ్మద్ అమీర్, అభిషేక్‌ను ఉద్దేశించి చేసిన లప్పేబాజ్(గుడ్డిగా బ్యాట్ ఊపేవాడు) అనే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో దుమారం రేపాయి.

వరుసగా మూడు సార్లు డకౌట్ అయినప్పుడు అభిషేక్‌ను విమర్శించిన వారందరికీ, జింబాబ్వేపై 55 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో అతను గట్టి సమాధానం ఇచ్చాడు. తాజాగా ఈ వివాదంలోకి భారత వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఎంట్రీ ఇచ్చి, మహమ్మద్ అమీర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

అభిషేక్ శర్మను లప్పేబాజ్ అనడంపై అశ్విన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అభిషేక్ ఆడే తీరును ఎవరైనా విమర్శించవచ్చు కానీ, అతనికి టెక్నిక్ లేదని అనడం తగదని అశ్విన్ స్పష్టం చేశారు. "ప్రస్తుత క్రికెట్ ప్రపంచంలో అత్యుత్తమ బ్యాట్ స్వింగ్(బ్యాట్ ఊపే వేగం, శైలి) ఉన్న ఆటగాళ్లలో అభిషేక్ ఒకడు. మనందరికీ తెలుసు, యువరాజ్ సింగ్ అతనికి మెంటార్‌గా ఉన్నారని. నా ఉద్దేశంలో అభిషేక్ బ్యాట్ స్వింగ్ స్వయానా యువరాజ్ సింగ్ కంటే మెరుగ్గా ఉంటుంది. ఇంతకంటే అందమైన బ్యాట్ స్వింగ్‌ను మనం ఊహించలేం" అంటూ అశ్విన్ ఆకాశానికెత్తారు.అభిషేక్ శర్మ బంతిని బాదినప్పుడు అది చాలా దూరం వెళ్తుందని, ఆ పవర్ చూసి కొందరు అతను గుడ్డిగా ఆడుతున్నాడని పొరపడుతుంటారని అశ్విన్ విశ్లేషించారు. అయితే అభిషేక్ చేయాల్సిన చిన్న మార్పును కూడా అశ్విన్ సూచించారు. "ప్రతి బంతినీ బౌండరీ దాటించాలని చూడటమే అభిషేక్ చేస్తున్న చిన్న పొరపాటు. దానివల్ల కొన్నిసార్లు వికెట్ పారేసుకుంటున్నాడు" అని చెప్పారు. అయినప్పటికీ, అతని షాట్లలో ఉండే క్లారిటీ మరియు టైమింగ్‌ను తక్కువ అంచనా వేయలేమని అశ్విన్ అభిప్రాయపడ్డారు.వరల్డ్ కప్ ఆరంభంలో వరుసగా మూడు సార్లు సున్నాకే అవుట్ అయినప్పుడు అభిషేక్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాడు. సౌతాఫ్రికా పై కేవలం 15 పరుగులకే పరిమితమైనా, జింబాబ్వేతో జరిగిన డూ ఆర్ డై మ్యాచ్‌లో 30 బంతుల్లోనే 55 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

## ఇంగ్లాండ్ చేతిలో పాకిస్థాన్ జాతకం..

## కివీస్ దెబ్బ కొడితే పాక్ ప్యాకప్ చెప్పాల్సిందే




టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకుంది. సెమీఫైనల్ బెర్తుల కోసం జట్ల మధ్య పోరు రసవత్తరంగా మారింది. ముఖ్యంగా గ్రూప్-2లో పాకిస్థాన్ పరిస్థితి ఇప్పుడు చావు రేవో అన్నట్టుగా తయారైంది. శుక్రవారం (ఫిబ్రవరి 27) ఇంగ్లాండ్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న సూపర్-8 మ్యాచ్ ఫలితంపై పాకిస్థాన్ భవిష్యత్తు ఆధారపడి ఉంది.: ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకుంది. సెమీఫైనల్ బెర్తుల కోసం జట్ల మధ్య పోరు రసవత్తరంగా మారింది. ముఖ్యంగా గ్రూప్-2లో పాకిస్థాన్ పరిస్థితి ఇప్పుడు చావు రేవో అన్నట్టుగా తయారైంది. శుక్రవారం (ఫిబ్రవరి 27) ఇంగ్లాండ్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న సూపర్-8 మ్యాచ్ ఫలితంపై పాకిస్థాన్ భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఈ ఒక్క మ్యాచ్ పాకిస్థాన్‌ను సెమీస్‌కు చేరుస్తుందా లేక ఇంటికి పంపిస్తుందా అన్నది తేలిపోనుంది. ప్రస్తుతం పాక్ అభిమానులంతా తమ జట్టు కోసం కంటే, ఇంగ్లాండ్ గెలవాలని ఎక్కువగా కోరుకుంటున్నారు.సూపర్-8లో గ్రూప్-2 సమీకరణాలను ఒకసారి పరిశీలిస్తే.. ఇంగ్లాండ్ ఇప్పటికే సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. శ్రీలంక జట్టు వరుస ఓటములతో టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇప్పుడు మిగిలిన ఒకే ఒక్క సెమీస్ బెర్త్ కోసం పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్లు పోటీ పడుతున్నాయి. కివీస్ జట్టు రెండు మ్యాచ్‌లు ఆడి ఒక విజయం, ఒక రద్దుతో 3 పాయింట్లు సాధించింది. మరోవైపు సల్మాన్ ఆగా నేతృత్వంలోని పాకిస్థాన్ జట్టు ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచుల్లో ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయలేకపోయింది. న్యూజిలాండ్‌తో మ్యాచ్ వర్షార్పణం కావడంతో ఒక పాయింట్ రావడమే పాకిస్థాన్‌కు దక్కిన ఏకైక ఊరట.ప్పుడు అసలు ముచ్చట ఏంటంటే.. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ గెలిస్తే పాకిస్థాన్ ఆశలు గల్లంతవుతాయి. కివీస్ గెలిస్తే వారి పాయింట్లు 5కి చేరుతాయి. అప్పుడు పాకిస్థాన్ తన చివరి మ్యాచ్‌లో శ్రీలంకపై గెలిచినా కేవలం 3 పాయింట్ల దగ్గరే ఆగిపోతుంది. అంటే కివీస్ విజయం పాకిస్థాన్‌కు మరణశాసనమే. ఒకవేళ ఇంగ్లాండ్ చేతిలో న్యూజిలాండ్ ఓడిపోతేనే పాకిస్థాన్‌కు చిన్నపాటి అవకాశం ఉంటుంది. అప్పుడు పాక్ తన చివరి మ్యాచ్‌లో లంకను భారీ తేడాతో ఓడించి, మెరుగైన రన్ రేట్‌తో సెమీస్ చేరే ఛాన్స్ ఉంటుంది.పాకిస్థాన్ జట్టు ఈ సూపర్ 8లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో కేవలం 2 వికెట్ల తేడాతో ఓడిపోయి చేజేతులా సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇప్పుడు తమ ప్రతాపం చూపడం కంటే, పక్క జట్ల ఫలితాలపై ఆధారపడటం పాక్ జట్టుకు అలవాటుగా మారింది. మరి ఇంగ్లాండ్ జట్టు న్యూజిలాండ్‌ను ఓడించి పాకిస్థాన్‌కు ప్రాణం పోస్తుందా? లేక కివీస్ గెలిచి పాకిస్థాన్‌ను విమానం ఎక్కించి పంపేస్తుందా? అన్నది తేలిపోనుంది.

# యాశిక అందాల దాడి తట్టుకోగలమా



బుల్లితెర –వెండి తెర నటి యాషిక ఆనంద్ సుపరిచితమే. అమ్మడు రెండు చోట్లా దున్నేస్తుంది. సినిమాలు సినిమాలే...సీరియల్స్ సీరియల్సే అంటూ రెండు చేతులా సంపాదనే. ప్రస్తుతం అమ్మడి ఖాతాలో చాలా సినిమాలున్నాయి. అలాగని సోషల్ మీడియాని లైట్ తీసుకోలేదు. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫోటోలతో యువతని ఆకర్షిస్తునే ఉంది. ఇన్ స్టా వేదికగా గ్లామర్ పరంగా తనదైన ముద్ర ఎప్పుడో వేసింది. ఇప్పటికీ వేస్తూనే ఉంది. యాషిక నుంచి ఎలాంటి ఫోటో లీకైనా! లక్షల్లో వ్యూస్ రావాల్సిందే. ఆ రేంజ్ లో ఒంపుసొంపులతో అదరగొడుతుంది. తాజాగా మరో టెం...గ్ ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా తెలుపు వర్ణం డిజైన్ లో సెగలు పుట్టించే ఫోటోతో కుర్రాళ్లని కవ్వించేస్తుంది. అమ్మడి చబ్బీ ఫోజుకి అంతా ఫిదా అవతున్నారు. యశిక ముస్తాబైన విధానం.. నెక్ పై పూసల దండ..చేతికి ఎంపిక చేసుకున్న గాజులు అమ్మడిని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం ఈ ఫోటో అంతార్జాలంలో వైరల్ గా మారింది. యశిక బ్యూటీకి యువత ఫిదా అవుతుంది. అమ్మడికి కోలీవుడ్ నుంచే వీరాభిమానులున్నార కుంటే పొరబడినట్లే..అంతకు మించిన ఫాలోయింగ్ టాలీవుడ్ లోనూ ఉంది. బ్యూటీ నోటా సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని సాధించలేదు. ఆ తర్వాత ఇక్కడ అవకాశాలు రాలేదు. ప్రస్తుతం కోలీవుడ్ లో ఫుల్ బిజీగా ఉంది. ఏడేళ్ల కెరీర్ లో ఏన్నడు లేనంత బిజీగా సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఆరు సినిమాలు సెట్స్ లో ఉన్నాయి. కొత్త ప్రాజెక్ట్ లు లైన్ లోకి తెస్తోంది. ఛాన్స్ ఇస్తే మళ్లీ టాలీవుడ్ లో కి కంబ్యాక్ అవ్వాలని ప్రయత్నాలు చేస్తుంది. కానీ ఆ ఛాన్స్ మాత్రం రావడం లేదు.

# జాన్వీ బ్యాక్ లెస్ ఫోజు బంతాడేస్తోందే!



జాన్వీకపూర్ ఫ్యాషన్ ఎంపికల గురించి చెప్పాల్సిన పనిలేదు. అల్ట్రా మోడ్రన్ డిజైన్స్ అయినా ..ట్రెడీష నల్ దుస్తుల్లోనైనా అమ్మడు సెగలు తప్పనిసరి. ఫ్యాషన్ ఎంపికల్లో తనదైన మార్క్ వేస్తుంది. మార్కెట్ లో న్యూ ట్రెండ్ ని ఫాలో అవ్వడంలో ముందుకుంటుంది. చిట్టిపొట్టి దుస్తుల్లోనే కాదు.. సంప్రదాయ చీరకట్టులోనూ కాక పుట్టించడం జాన్వీ స్పెషాల్టీ. ఇప్పటికే ఎన్నో డిజైన్డ్ సారీస్ లో కుర్రకారు హృదయాల్ని ఛింద్రం చేసింది. తాజాగా అమ్మడు ఈసారి బ్యాక్ లెస్ ఫోజ్ తో మంటలు పుట్టించే ఫోటోతో ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా బ్లూకలర్ చీరలో మ్యాచింగ్ రవిక ధరించి వీపు అందాన్ని ధారళంగా గాలికి వదిలేసింది. ఆ వీపుపై కనీసం కిటికీలు కూడా లేవు. అంతా ఓపెన్ అంటూ ఇలా ఓపెన్ చేసేసింది. నెక్ అండ్ రిబ్స్ సపోర్ట్ తో డిజైన్ చేసి బ్లౌజ్ ఇది. ఇందు లో పాలనురుగుల సౌందర్యం మరింత ప్రకాశవంతంగా ఫోకస్ అవుతుంది. అమ్మడు కళ్లు మూసుకుని...చేతిని అలా మెడపై వేసుకుని రుద్దుతూ కెమెరాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. జాన్వీ అభిమానులంతా అమ్మడి బ్యూటీకి ఫిదా అవుతున్నారు. సాధారణంగా జాన్వీ ఫోటోలంటే వాయు వేగంతో దూసుకుపోతాయి. అందులోనూ ఇలాంటి బ్యాక్ లెస్ ఫోజులు వదిలితే మార్కెట్ లో రచ్చ మామూలుగా ఉంటుందా? నెట్టింట దుమ్ము దుమారం రేచిపోతుంది. ఇప్పడదే జరుగుతోంది. ఇక అమ్మడి కెరీర్ సంగతి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్..టాలీవుడ్ ని పరుగులు పెట్టిస్తుంది. – దేవర తర్వాత టాలీవుడ్ లో మరింత బిజీ అవుతుంది. ఆ సినిమా రిలీజ్ కి ముందు కొత్త అవకాశాలు వరుసలో ఉన్నాయి. మహేష్ ..రామ్ చరణ్...బన్నీ కి జోడీగా జాన్వీ పర్ఫెక్ట్ అంటూ అభిమానులు పోస్ట్ లు చేస్తున్నారు.

# పాయల్ పై డైరెక్టర్ ఏమని కంప్లైంట్ ఇచ్చారంటే?



పాయల్ రాజపుత్.. RX 100 సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీకి పరిచయమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత అవకాశాలు పెద్దగా దక్కించుకోలేకపోయింది. రీసెంట్ గా మంగళవారం సినిమాతో మంచి హిట్ అందుకుంది. గ్లామరస్ పాత్రలే కాదు.. ఛాలెంజింగ్ రోల్స్ కూడా చేయగలనని నిరూపించుకుంది. ఇప్పుడు మరో ఛాలెంజింగ్ రోల్ లో కనిపించనుంది పాయల్. క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ గా ప్రేక్షకుల ముందుకు రానున్న రక్షణ సినిమాలో పాయల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తోంది. జూన్ 7న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ ఇటీవల అనౌన్స్ చేశారు. నిజ జీవిత ఘటన ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ప్రస్తుతం జరుగుతున్నాయి. ఇప్పుడు ఈ సినిమా విషయంలో తాజాగా పాయల్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అయిన విషయం తెలిసిందే. 2019–20 టీమ్ లో రక్షణ సినిమా ఒప్పుకున్నానని.. తనకు సక్సెస్ రావడంతో ఆ క్రేజ్ ను వాడుకుని ఇప్పుడు ఆ మూవీ రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని పాయల్ పేర్కొంది. తనకు పెండింగ్ ఉన్న పారితోషికం ఇంకా ఇవ్వలేదని, ప్రమోషన్స్ లో పాల్గొనాలని ఒత్తిడి చేస్తున్నారని చెప్పింది. లేకుంటే తెలుగు ఇండస్ట్రీ నుంచి బ్యాన్ చేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించింది. తన ప్రమేయం లేకుండా మూవీలో తన పేరు, పాత్ర ఉంటే లీగల్ యాక్షన్ తీసుకుంటానని ఆమె తెలిపింది.అయితే ఇప్పటికే పాయల్ పై రక్షణ మూవీ డైరెక్టర్ అండ్ నిర్మాత ప్రణ్ దీప్ ఠాకూర్.. తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలిలో ఫిర్యాదు చేశారు. ఆ విషయాన్ని %ఖఫీాజ% తాజాగా తెలిపింది. మార్చి 28న ఫిర్యాదు అందినట్లు, ఈ సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కూడా పేర్కొంది. ఆమె మేనేజర్ తో సంప్రదించి 45 రోజులుగా సమస్య సాల్వ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పింది. ఇటీవల ఆమె చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ప్రెస్ నోట్ లో వెల్లడించింది. ఇండస్ట్రీ నుంచి బ్యాన్ చేస్తారన్న వార్తలు దిగ్భ్రాంతి కలిగించినట్లు చెప్పింది. అప్పుడు పాయల్ కు ప్రమోషన్స్ కోసం డేట్స్ అడిగాను. ఆమె సినిమాను ఓటీటీలో రిలీజ్ చేసుకోమని సలహా ఇచ్చింది. అయితే అగ్రిమెంట్ ప్రకారం ఆమె 50 రోజుల డేట్స్ ఇచ్చింది. 47 రోజుల్లో షూటింగ్ పూర్తయింది. ప్రమోషన్స్ లో కూడా ఆమె పాల్గొనాల్సి ఉంది. కొవిడ్ కారణంగా అనేక సమస్యలు ఎదుర్కొని షూటింగ్ పూర్తి చేశాను. ప్రమోషన్స్ తర్వాత పెండింగ్ రెమ్యునరేషన్ రూ.6 లక్షలు ఇద్దామనుకున్నాను.
కానీ ఏప్రిల్ 4 నే చెక్ వేశాను. అయినా ప్రమోషన్స్ విషయంలో ఆమె స్పందించడం లేదు. పాయల్ అటెండ్ కాకపోతే సినిమా వల్ల ఆర్థికంగా నష్టపోతాను" అని ఫిర్యాదులో ప్రణ్ దీప్ పేర్కొన్నట్లు TFPC తెలిపింది. మరి ఈ వివాదం ఎప్పుడు ముగుస్తుందో చూడాలి.

# బేబీ అందాలకు క్లీన్ బౌల్డ్ అవ్వాల్సిందే..



బుట్ట బొమ్మ పూజా హెగ్దే ప్రస్తుతం తెలుగు సినిమాలు ఏవి చేయకపోయినా మొన్నటిదాకా అమ్మడు ఇక్కడ తన ఫాం కొనసాగించింది. సడెన్ గా పూజాకి తెలుగులో అవకాశాలు ఎందుకు తగ్గాయో తెలియదు కానీ టాలీవుడ్ లో మాత్రం అమ్మడికి టఫ్ టైం నడుస్తుందని చెప్పొచ్చు. మొన్నటిదాకా తెలుగు, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ వచ్చిన పూజా బేబీ ఇప్పుడు తెలుగులో అవకాశాలు లేక వెనకబడింది. మహేష్ గుంటూరు కారం సినిమా లో మొదట హీరోయిన్ గా ఓకే అయిన పూజా ఆ తర్వాత కొన్ని కారణాల వల్ల సినిమా నుంచి బయటకు వచ్చింది. అయితే సినిమాలో కనీసం స్పెషల్ సాంగ్ కోసం అయినా ఆమెను తీసుకుంటారన్న టాక్ నడుస్తుంది. దాని గురించి కూడా సరైన అప్డేట్ బయటకు రావట్లేదు. సినిమాలు చేసినా చేయకపోయినా తన ఫోటో షూట్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది పూజా హెగ్దే. సినిమాల్లో కూడా పూజా తొడల అందాలకు ఆడియన్స్ పిచ్చెక్కిపోతుంటారు. తనలా రెచ్చిపోవడం ఎవరి వల్ల కాదనేలా పూజా బేబీ గ్లామర్ ట్రీట్ అందిస్తుంది. ఇక లేటెస్ట్ గా మరోసారి తన ఫోటో షూట్ తో కుర్రాళ్ల హృదయాలను కొల్లగొట్టేస్తుంది అమ్మడు. బ్లాక్ వైట్ లో షర్ట్ ఒక్కటే వేసుకున్న పూజా అలా తన తొలిడలిల అందాల ప్రదర్శనతో అదరగొట్టేస్తుంది. దానికి తోడు లూజ్ హెయిర్ తో కత్తిలాంటి చూపులతో ఫాలోవర్స్ ని డిస్టర్బ్ చేస్తుంది బుట్ట బొమ్మ. ఎలాంటి వారైనా సరే ఆ చూపుల మత్తులో పడి గిజగిజలాడుతారని చెప్పొచ్చు. అందాల ప్రదర్శనలో ఎలాంటి అడ్డుగోడలు పెట్టుకోని పూజా హెగ్దే సినిమాల కన్నా ఫోటో షూట్స్ తోనే ఎక్కువ స్కిలిన్ షో చేస్తుంది. ఇవన్ని కూడా ఆమె కెరీర్ కు ప్లస్ అవుతాయని చెప్పొచ్చు. సినిమాల్లో జోరు తగ్గించినా కూడా ఫోటో షూట్స్ తో మాత్రం ఆడియన్స్ కి కావాల్సిన ఎంటర్టైన్మెంట్ అందిస్తుంది పూజా హెగ్దే. వాటితో పాటు సినిమాలు కూడా చేస్తే చూడాలని ఆమె ఫ్యాన్స్ కోరుతున్నారు. మొన్నటిదాకా తెలుగు సినిమాల కోసం ఎదురుచూసిన పూజా హెగ్దే ఆఫర్లు రావట్లేదని లైట్ తీసుకుందని తెలుస్తుంది. వరుసగా రెండు సినిమాలు పడితే మాత్రం పూజా హెగ్దే తిరిగి ఫాం లోకి వచ్చే ఛాన్స్ ఉంది.

# టాప్ హీరోయిన్ల టాటూ స్టోరీస్



టాటూ ట్రెండ్ ఈనాటిది కాదు. దశాబ్దాలుగా పచ్చబొట్ల సంస్కృతితో భారతీయులకు పరిచయం ఉంది. అయితే సెలబ్రిటీల వల్ల ఈ సంస్కృతికి అద్భుత ప్రచారం దక్కుతోంది. ఇటీవలి కాలంలో పాపులర్ కథానాయికలు ప్రత్యేకించి టాటూ (పచ్చబొట్లు) పై ఎంతో మోజు చూపిస్తున్నారు. నేటితరం నటీమణులు రెగ్యులర్ గా తమ టాటూలను ప్రదర్శిస్తుంటే, నాటి మేటి తరం కూడా టాటూలతో హాట్ టాపిగ్గా మారుతున్నారు. ఇటీవల కథానాయికల ఫ్యాషన్ సెన్స్ అలవాట్లపై నిరంతరం ఆన్ లైన్ లో చర్చ సాగుతోంది. ప్రస్తుతం ట్రెండీ టాటూ కల్చర్ పైనా ఆన్ లైన్ లో డిబేట్ నడుస్తోంది. టాలీవుడ్ అగ్ర కథానాయిక సమంత తన నడుపు పై భాగంలో టాటూ వేయించుకుని చాలా కాలం పాటు మెరుపులు మెరిపించింది.
వైఎంసి అని టాటూ వేయించుకుంది. ఏమాయ చేశావేకు ఇది షార్ట్ ఫామ్. బుల్లితెర యాంకర్ అనసూయ ఎక్కువగా ఫొటో షూట్లలో టాటూని హైలైట్ చేస్తుంది.
తన మెడకి బాగా కింద వైపు టాటూ వేయించుకుని యువతరాన్ని ఆకర్షిస్తుంది. రష్మిక మందన్నా తన కుడిచేతిపై టాటూతో ముచ్చట పడుతోంది. సీనియర్ బ్యూటీ త్రిషకు ఈ టాటూల పిచ్చి మరీ ఎక్కువ. ఈ బ్యూటీ తన చేతి మీదనే కాదు వీ షేప్ వద్దా టాటూ వేయించుకుని .. టాటూలపై తన మనసును చాటుకుంది. కమల్ హాసన్ గారాలపట్టి శ్రుతిహాసన్ వెస్టన్ స్టైల్ ని ఇష్టపడుతుంది.
గోథిక్ మేకప్ తో పాటు టాటూలపై తనకు ఎంత మమకారం ఉందో నిరూపించింది. తన వీపు.. మెడ భాగాల్లో టాటూలు వేయింకుని మరీ ఈ అమ్మడు మురిసిపోతోంది.
నయనతార- ప్రియమణి- తాప్సి- ఇలియానా- చార్మి టాటూలతో కుర్రకారు మనసులో గిలిగింతలు పెట్టిన వారి జాబితాలో ఉన్నారు. దీపిక పదుకొనే 82 డిగ్రీ ఇ అనే టాటూ వేయించుకుంది. 82 డిగ్రీల ఈస్ట్ అనేది దీనర్థం. ఇది స్కిన్ కేర్ బ్రాండ్ పేరు. అంతకుముందు ఆర్.కే అనే అక్షరాలను టాటూగా వేయించుకుంది. రణబీర్ కపూర్ అని దీనర్థం. కానీ రణబీర్ తో బ్రేకప్ అయ్యాక దీపిక ఆ టాటూను చెరిపేసింది. సమంత కూడా చై అనే టాటూ వేయించుకుందని దానిని రిమూవ్ చేసిందన్న టాక్ కూడా ఉంది. ఫరియా అబ్దుల్లా కాలిపై చెట్టు వేర్లు టాటూగా కనిపిస్తాయి. అయితే ప్రతి మనిషికి రూట్స్ ముఖ్యం అనేది ఫరియా భావన అని తెలిసింది. రష్మిక కాలేజ్ రోజుల్లోనే (ఏదీ మార్చలేం) అనే టాటూని వేయించుకున్నారు. జాన్వీ కపూర్ 'ఐ లవ్ యు లబ్బూ' అనే టాటూ వేయించుకున్నారు. దీనిని శ్రీదేవి ఎంతో ప్రేమతో ఒక పేపర్ పై రాసిచ్చారట. నయనతార చేతిపై ఉన్న టాటూ మీనింగ్ పాజిటివిటీ. కోలీవుడ్ మీడియా దీనిని డీకోడ్ చేసింది. ప్రియా వారియర్ ఛాతీపై 'సీజ్ ది డే' అనే టాటూతో కనిపిస్తుంది. చేతిపైనా ఒక టాటూ ఉంది.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.